SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 19 | సంచిక: 20 | ఎడిటర్ : విక్రం కుమార్ | గురువారం 23 అక్టోబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |

# డేంజర్ బెల్స్


**కాంగ్రెస్‌అధిష్టానంలో తీవ్ర ఆందోళన**

## తెలంగాణ రాజకీయ సునామీ



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన కొద్ది కాలంలోనే ఢిల్లీ అధిష్టానం దృష్టి పెట్టేంత స్థాయిలో అంతర్గత సంక్షోభంలో కూరుకుపోయింది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న పాలనపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అంతర్గత సమావేశంలో వ్యక్తం చేసినట్లుగా ప్రచారమవుతున్న విమర్శలు, రాష్ట్ర రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టిస్తున్నది.

మిగతా 5 లో





- సీఎం ఆదేశాలతో తక్షణ చర్యలు
- ఆగమేఘాలమీద రవాణా శాఖ నిర్ణయం
- నంబర్ ప్లేట్ రికగ్నేషన్ అమలు

# ఆర్టీఏ చెక్‌పోస్టుల ఎత్తివేత




**హైదరాబాద్, అక్టోబర్ 22 :** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రహదారులపై ఉన్న రవాణా చెక్ పోస్టులను వెంటనే ఎత్తివేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆదేశాలిచ్చారు. దీంతో తక్షణమే ఈ నిర్ణయాన్ని అమలు చేస్తున్నట్లు రవాణా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సాయంత్రం 5 గంటల్లోగా మూసివేతపై పూర్తి నివేదికను ఇవ్వాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. సీఎం రేవంత్ ఆదేశాలతో తక్షణమే చెక్‌పోస్టుల కార్యకలాపాలు నిలిపివేయాలని ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ ఆకస్మిక, తక్షణ ఆదేశాలు జారీ చేశారు. చెక్ పోస్టుల వద్ద ఉన్న సిబ్బందిని వెంటనే వేరే బాధ్యతల్లో వినియోగించుకోవాలని ఉత్తర్వులు ఇచ్చారు. రహదారులపై వాహనాల రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని, చెక్ పోస్టుల వద్ద

మిగతా 2 లో



05

# తిరుమలలో కుండపోత

జలమయం అయిన మాడవీధులు
కనువిందు చేస్తున్న జలపాతాలు



## రెండేళ్లలో ఉస్మానియా
# ఆస్పత్రి పూర్తి

- ఆధునిక పద్ధతుల్లో అవసరాల మేరకు నిర్మాణాలు
- ఆస్పత్రికి అసవరమైన వైద్య పరికారలు సిద్ధం చేయాలి
- ప్రజలకు ఇబ్బంది లేకుండా సమన్వయంతో ముందుకు సాగాలి
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు

**హైదరాబాద్, అక్టోబర్ 22:** గోషామహల్ వద్ద చేపట్టిన ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం రెండేళ్లలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉస్మానియా నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనుల పురోగతిపై సీఎం సమీక్షించారు. నూతన ఆసుపత్రి అవసరాలకు తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలని ఇంజినీరింగ్ అధికారులకు సీఎం సూచించారు. ఆసుపత్రి నిర్మాణ పనులతో పాటు స్థానికులకు ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు.

మిగతా 2 లో


# నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

బీసీ రిజర్వేషన్లు.. స్థానిక ఎన్నికలపై చర్చ
కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం

03



తెలంగాణ మంత్రి వర్గం సీఎం అధ్యక్షతన గురువారం సచివాయలంలో మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం కానుంది. ఈ సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు, సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు భవిష్యత్ కార్యాచరణపై కేబినెట్ చర్చించనుంది.




# ఎస్కార్ట్‌తో వచ్చి.. క్రికెట్ ఆడి..

యూనిఫాంలో క్రికెట్ ఆడిన పోలీస్ ఆఫీసర్
ఎమ్మెల్యే కొడుకు వీడియో వైరల్

05




## గల్ఫ్ ప్రవాసుల కోసం
# ప్రవాసాంధ్ర భరోసా

- దురదృష్టవశాత్తు మరణిస్తే 10 లక్షల వరకు పరిహారం
- దుబాయ్ చేరుకున్న సీఎం చంద్రబాబు
- ఎల్లుండి ప్రవాసీయులతో భారీ సమావేశం
- తొలిరోజు పలు రంగాల ప్రముఖులతో చర్చలు
- ప్రధాని చొరవతో దేశంలో విప్లవాత్మక మార్పులు

**అమరావతి :** దుబాయ్ సహా యూఏఈ దేశాల్లోని వివిధ రంగాలకు చెందిన సంస్థలు, ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చంద్రబాబు చర్చించారు. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, క్వాంటం కంప్యూటింగ్, పెట్రో కెమికల్స్, పోర్టులు, లాజిస్టిక్స్, ఏవియేషన్, ఇండస్ట్రియల్ పార్కులు, రియల్ ఎస్టేట్, డేటా సెంటర్లు, ఆతిథ్య రంగం, ఫుడ్ ప్రాసెసింగ్

మిగతా 5 లో

## అత్యాచారాలకు పాల్పడితే
# కఠిన శిక్షలు

మహిళల జోలికి వస్తే ఉక్కుపాదంతో అణచివేస్తాం
గురుకుల పాఠశాల విద్యార్థిని ఘటనపై లోకేశ్

5లో





02

## బంగాళాఖాతంలో అల్పపీడనం

నాలుగు రోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు

# బాలిక కిడ్నాప్, అత్యాచారం

నిందితుడికి 32 ఏండ్ల జైలు
నల్లగొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు

వివరాలు 2వ పేజీలో



23-10-25 Samayam_Layout 1 10/23/2025 2:41 AM Page 2



# తెలంగాణ రవాణా చెక్ పోస్టుల ఎత్తివేత

మొదటి పేజీ తరువాయి

బోర్డులు, బ్యారికేడ్లు, తొలగించాలని డీటీవోలకు సూచించారు. అలాగే చెక్ పోస్టుల వద్ద ఉన్న రికార్డులు, పరికరాలు, ఫర్నిచర్‌ను డీటీవో కార్యాలయాలకు తరలించాలని ఆదేశించారు. అన్ని ఆర్థిక, పరిపాలనా రికార్డులను సరిచూసి భద్రపరచాలని హుకుం జారీ చేశారు. అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఏర్పాటు చేసిన రవాణాశాఖ చెక్‌పోస్టుల్లో అవినీతి రవాణా అవుతోంది. కొందరు అధికారులు ప్రైవేటు సిబ్బందిని పెట్టుకుని యథేచ్ఛగా అక్రమ వసూళ్లు కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలోని రవాణాశాఖ చెక్‌పోస్టులను రద్దు చేస్తూ జులై ఆఖరి వారంలోనే రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. నెలరోజులు ఆలస్యంగా జీఓ జారీ అయ్యింది. ఉత్తర్వులు వచ్చి దాదాపు రెండు నెలలు గడుస్తున్నా చెక్‌పోస్టులను ఇంకా తొలగించలేదు. జీఎస్టీ అమల్లోకి వచ్చాక చెక్‌పోస్టుల అవసరం దాదాపుగా తగ్గింది. కేంద్రం సూచనల మేరకు దేశంలోని అనేక రాష్ట్రాలుసంవత్సరాల క్రితమే చెక్‌పోస్టులను రద్దు చేశాయి. కానీ తెలంగాణలో కొనసాగుతున్నాయి. ఏడాదిన్నర క్రితమే తెలంగాణలో చెక్‌పోస్టుల రద్దుకు రవాణాశాఖ నిర్ణయం తీసుకున్నా.. కొందరు అధికారుల బలమైన ఒత్తిళ్ల కారణంగా ఇన్నాళ్లు ఆ నిర్ణయం వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు రెండు నెలల క్రితం జీఓ జారీ అయినా అవినీతి అధికారుల తీరు మారలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని చెక్‌పోస్టులు రద్దు చేయాలని రవాణాశాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. చెక్ పోస్టులను ఎత్తివేసిన ప్రభుత్వం వాటి స్థానంలో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ (ఏఎన్‌పీఆర్) అనే అడ్వాన్స్ టెక్నాలజీని




అందుబాటులోకి తీసుకురానుంది. ఈ అడ్వాన్స్?డ్ కెమెరా సిస్టమ్ హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ లో ఉన్న ప్రధాన రవాణా శాఖ ఆఫీస్‌కు అనుసంధానమై ఉంటుంది. దీంతో రవాణా శాఖలో పారదర్శకత స్పష్టంగా కనిపించనున్నది. అయితే, ప్రస్తుతం డ్యూటీ చేస్తున్న సిబ్బందికి కొత్త బాధ్యతలు అప్పగించనున్నారు. ఏ వెహికల్ అయినా కెమెరా కండ్లుగప్పి ఇతర మార్గాల ద్వారా రాష్ట్రంలోకి వస్తే.. వాటిని జాతీయ రహదారులపై అడ్డుకొని చర్యలు తీసుకునేందుకు వీలుగా మొబైల్ స్క్వాడ్‌లను కూడా రంగంలోకి దింపనున్నారు. ఈ వ్యవస్థపై ముందుగా గూడ్స్ ట్రాన్స్?పోర్ట్ చేసే వాహన యజమానుల అసోషియేషన్ కు ఆర్టీఏ అధికారులు అవగాహన కల్పించ నున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ప్యాసింజర్ వెహికల్స్‌తో పాటు సరకు రవాణా వాహనాల పర్మిట్లు, మిగిలిన అనుమతులన్నీ ముందే ఆన్ లైన్ లో పొందేలా రాష్ట్ర రవాణా శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి అనుమతుల్లేకుండా లేదా నిబంధనలు ఉల్లంఘించి రాష్ట్రంలోకి ప్రవేశిస్తే వెంటనే గుర్తించి చర్యలు తీసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటి వరకు 15 చెక్ పోస్టుల అంతరాష్ట్ర చెక్ పోస్టుల దగ్గర విధుల్లో ఉన్న సుమారు 70 మంది ఎంవీఐలు, ఏఎంవీఐలు, ఇతర సిబ్బందిని ప్రస్తుతం రవాణా శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో నియమించనున్నారు. జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత జాతీయ రహదారులపై రవాణా సమస్యలు లేకుండా, సాఫీగా ప్రయాణం జరిగేందుకు వీలుగా చెక్ పోస్టులను ఎత్తేయాలని గతంలోనే కేంద్రం ఆయా రాష్ట్రాలను ఆదేశించింది.



# రెండేళ్లలో ఉస్మానియా ఆస్పత్రి పూర్తి

మొదటి పేజీ తరువాయి

నిర్మాణ పనులు వేగవంతం చేయడానికి వైద్యారోగ్య శాఖ, పోలీసు, జీహెచ్ఎంసీ, ఆర్అండ్‌బీ, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పది రోజులకోసారి సమావేశమై ఏవైనా సమస్యలుంటే పరిష్కరించుకుంటూ పనులు వేగంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. పనుల వేగవంతానికి సమన్వయ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. రానున్న వందేళ్ల అవసరాలకు తగిన సదుపాయాలతో కొత్త ఉస్మానియా ఆసుపత్రి ఉండాలని.. ఆధునిక వైద్య పరికరాలతో అత్యాధునిక సదుపాయాలు కల్పించాలని వెల్లడించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి నిర్మాణ సమీక్ష చేయాలని అధికారులకు సూచనలు చేశారు. స్థానికులకు ఇబ్బంది లేకుండా రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లోనూ ఆసుపత్రుల పనుల పర్యవేక్షణకు అధికారుల నియామకం జరిగిందన్నారు. వచ్చే జూన్ నాటికి అన్ని మెడికల్ కళాశాలలు, ఆసుపత్రుల పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ట్రాఫిక్, భద్రతా ప్రణాళికలను ముందుగానే సిద్ధం చేయాలని పోలీసులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఈ సమావేశానికి సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు శ్రీనివాసరాజు, శేషాద్రి, సెక్రటరీ మాణిక్ రాజ్, హెల్త్ సెక్రటరీ క్రిస్టినా, ఆర్అండ్‌బీ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, ఎంఏ అండ్ యూడీ సెక్రటరీ ఇలంబర్తి, డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# రౌడీషీటర్ వేధింపులతో యువతి ఆత్మహత్య



**ఖమ్మం, అక్టోబర్ 22:** తన కోరిక తీర్చాలని కొంత కాలంగా వెంటపడటమే కాకుండా.. రెచ్చిపోయి బలవంతం చేయబోవడంతో మనస్తాపం చెందిన ఆమె ఆత్మహత్యకు పాల్పడింది. వివరాల్లోకి వెళ్తే.. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెం పంచాయతీ జగ్యాతండాకు చెందని బోడ సుశీల(28)పై ఆమె ఇంటి ఎదురుగా ఉండే రౌడీ షీటర్ ధరావత్ వినయ్ కొంతకాలంగా కన్నేశాడు. ఆమెను తరచూ వేధింపులకు గురిచేసేవాడు. ఈ క్రమంలో పత్తి తీసేందుకు సుశీల మరో మహిళతో కలిసి సోమవారం నాడు కొణిజర్ల మండలం అమ్మపాలెం వెళ్లింది. అక్కడ సుశీలను గమనించిన రౌడీషీటర్ ధరావత్ వినయ్ ఆమె దగ్గరకు వెళ్లాడు. తన కోరిక తీర్చాలని వేధింపులకు దిగాడు. సుశీల ప్రతిఘటించడంతో ఆమెపై దాడికి పాల్పడి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. దీంతో మనస్తాపం చెందిన సుశీల ఇంటికి వచ్చిన తర్వాత ఉరేసుకుంది. వినయ్ వేధింపుల వల్లే తన భార్య ఆత్మహత్య చేసుకుందని సుశీల భర్త శివకుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉంటే సుశీల మృతిపై ఆమె బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సుశీల ఒంటిపై గాయాలు ఉన్నాయని, శవపరీక్షలో వాటిని పరిగణనలోకి తీసుకోలేదని, ఉరేసుకుని మరణించిందని మాత్రమే వైద్యులు చెబుతున్నారని ఆరోపించారు. ఈ కేసును పక్కదారి పట్టిస్తున్నారని ఆందోళనకు దిగారు.

# మూసారాంబాగ్ పాత వంతెన కూల్చివేత

## వాహనరాకపోకలకు సురక్షితం కాదని నిర్ణయం

**హైదరాబాద్, అక్టోబర్ 22:** మూసారాంబాగ్ పాత బ్రిడ్జి ప్రస్థానం ఇక ముగిసింది. ఇక్కడ ఇప్పటికే ఓవైపు కొత్త బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతుండగా, పాత బ్రిడ్జి ఇటీవల వచ్చిన భారీ వరదలకు కోతకు గురైంది. దీంతో పటిష్టను పరిశీలించిన జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ అధికారులు వాహనాల రాకపోకలకు బ్రిడ్జి సురక్షితం కాదని తేల్చారు. దీంతో మూసారాంబాగ్ బ్రిడ్జిని కూల్చి వేస్తున్నారు జీహెచ్ఎంసీ అధికారులు. నూతన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణంలో ఉండగానే పాత బ్రిడ్జిని కూల్చి వేస్తున్నారు అధికారులు. అంబర్ పేట నుంచి దిల్ సుఖ్ నగర్ వెళ్లేందుకు వాహనదారులు ప్రత్యామ్నాయంగా గోల్నాక బ్రిడ్జిపై నుంచి వెళ్లవలెను. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న కొత్త బ్రిడ్జి పనులను కూడా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఇప్పటికే కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశించారు. వచ్చే ఏడాది మార్చిలోపు కొత్త బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని, అప్పటివరకు రాకపోకలు పూర్తిగా నిలిపివేయాలని నిర్ణయించారు. మొన్నటి వరదలతో ఈ పనులను వెంటనే పూర్తి చేయాలని టా÷-గ్గ÷ట్ పెట్టుకున్నారు. ఇప్పుడు ఈ పనులు పూర్తయితే వరదలు వచ్చిన సమయంలో వాహనదారులకు ఇబ్బందులు ఉండవని అధికారులు చెప్తున్నారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

## తెలంగాణలో నాలుగు రోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు

**హైదరాబాద్, అక్టోబర్ 22:** నైరుతి బంగాళాఖాతంలో బుధవారం అల్పపీడనం ఏర్పడింది. పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ గురువారం మధ్యాహ్నం నాటికి ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలకు ఆనుకొని ఉన్న నైరుతి, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారుతుందని వాతావరణశాఖ పేర్కొంది. ఆ తర్వాత పశ్చిమ-వాయువ్య దిశగా ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తాంధ్ర వైపు కదులుతూ రాబోయే 24గంటల్లో మరింత బలపడే అవకాశాలున్నాయని తెలిపింది. ఈ క్రమంలో తెలంగాణలో నాలుగు రోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. బుధవారం ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ పేర్కొంది. గురువారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి,



హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శుక్రవారం వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్, నాగర్ కర్నూల్, నారాయణపేట జిల్లాలో అక్కడక్కడ మోస్తరు వర్షాలు పడే సూచనలున్నాయని చెప్పింది. శనివారం వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే అవకాశం ఉందని చెప్పింది. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, హన్మకొండ జిల్లాల్లో వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది. ఈ మేరకు వాతావరణశాఖ ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.



# సకాలంలో మేడారం జాతర ఏర్పాట్లు

## అధికారులతో సమీక్షించిన గిరిజన శాఖ కార్యదర్శి

**హైదరాబాద్, అక్టోబర్ 22:** మేడారం మహాజాతర ఏర్పాట్లపై సచివాలయంలో గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. మేడారం జాతరకి గిరిజన సంక్షేమ శాఖ రూ. 150.00 కోట్లు మంజూరు చేయగా అందులో రూ. 90.00 కోట్లు సివిల్ వర్క్స్ కు, రూ. 60.00 నాన్ సివిల్ వర్క్స్ కు ఉద్దేశించారు. ఈ సమావేశంలో సివిల్ వర్క్స్ స్టేటస్, నాన్ సివిల్ వర్క్స్ యాక్షన్ ఎ÷-లాన్ మీద సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సబ్యసాచి ఘోష్ ములుగు జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర్ గారితో కలిసి మాట్లాడుతూ మేడారం జాతర ఏర్పాట్లను మొత్తం 8 జోన్లు, 31 సెక్టార్లుగా విభజించినట్లు తెలిపారు. జోన్?3 జంపన్న వాగు ప్రాంతంగా నిర్ణయించబడింది. జాతర సమయంలో 10 నుండి 12 వేలమంది పోలీసు సిబ్బంది విధుల్లో పాల్గొననున్నారు. ప్రతి జోన్‌కు ఒక జోనల్ ఆఫీసర్ను నియమించనున్నారు. 24 శాశ్వత టవర్స్, 20 సెల్-ఆన్-వీల్స్, 350 వై-ఫై పాయింట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. కోర్ రూట్లు మరియు పార్కింగ్ ప్రదేశాలను గుర్తించారు. మొత్తం 49 పార్కింగ్ ప్రదేశాలు (1050 ఎకరాలు) గుర్తించబడి, దాదాపు 4.5 నుండి 6 లక్షల వాహనాలు నిలిపే సదుపాయం కల్పించబడుతుంది. ఏర్పాట్లు నవంబర్ 30 నాటికి పూర్తవుతాయని తెలిపారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో కచ్చా నుండి డబుల్ లేన్ రూపంలో అభివృద్ధి చేస్తున్నారు. వీటిలో భాగంగా వైల్డ్‌లైఫ్ శాంక్చువరీలోని రహదారులు కూడా చేర్చబడ్డాయి. ఆర్/బీ శాఖ ద్వారా 42 కోట్లతో ఆలయం చుట్టూ రహదారులు, మరియు 92 కోట్లతో ప్రధాన రహదారులు నిర్మించబడుతున్నాయి. జాతర సమయానికి ముందు, మధ్య మరియు తరువాత ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు ప్రత్యేక జాతర సందర్శనలు చేపట్టనున్నట్లు తెలిపారు. జంపన్న వాగు వద్ద తాత్కాలిక రహదారి కూలిపోయిన కారణంగా మరమ్మత్తు పనులు వేగంగా జరుగుతున్నాయి. 517 బోరుపాయింట్లు/నీటి వనరులు, 250 కిలోమీటర్ల రహదారులపై లైటింగ్ పనులు జరుగుతున్నాయి. స్థానికుల సహకారంతో 6 స్లాటర్ సెంటర్లు ఏర్పాటు చేయబడ్డాయి. జంపన్న వాగు పునరుద్ధరణ పనులు సాగిస్తున్నట్లు ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపారు. 9,111 విద్యుత్ స్తంభాలు, 259 ట్రాన్స్ఫార్మర్లు అమర్చే పనులు విద్యుత్ శాఖ చేపట్టింది. జాతర ప్రాంతమంతా ఎండోమెంట్స్ శాఖ ఆధ్వర్యంలో ప్రకాశ ఏర్పాట్లు (ఇల్యూమినేషన్) చేయనున్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మేడారం సమ్మక్క?సారలమ్మ జాతర విజయవంతంగా జరిగేలా ఏర్పాట్లు పూర్తి చేయాలని శ్రీ సబ్యసాచి ఘోష్ ఆదేశించారు. మావేశంలో లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీపీ మహేష్ భగత్, ములుగు, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు, ములుగు ఎస్పీ, ఇతర సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సృష్టి కేసులో ఈడీ దూకుడు




**హైదరాబాద్, అక్టోబర్ 22:** రాష్ట్రంలో ఒక్కసారిగా సంచలనం రేకెత్తించిన సృష్టి ఫెర్టిలిటీ కేసుల్లో ఈడీ అధికారులు స్పీడ్ పెంచారు. ఇప్పటికే చంచల్‌గూడ మహిళా జైల్లో రిమాండ్‌లో ఉన్న నిందితులు డాక్టర్ నమ్రత, కల్యాణి, సంతోష్, నందినిని ఈడీ అధికారులు విచారిస్తున్నారు. అలాగేఈ కేసులో ప్రధాన నిందితుడు డాక్టర్ నమ్రత కుమారుడు జయంత్‌కృష్ణను సైతం ఈడీ అధికారులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంలో భారీ ఎత్తున మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ అధికారులు అనుమానిస్తున్నారు. గతంలో సృష్టి ఫెర్టిలిటీకి సంబంధించిన వ్యవహారంలో మొత్తం తొమ్మిది ప్రాంతాల్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. రాజస్థాన్‌కు చెందిన దంపతులు సికింద్రాబాద్ నార్త్ జోన్‌లోని గోపాలపురం పోలీసులను ఆశ్రయించి.. సృష్టి ఫెర్టిలిటీ ఆసుపత్రి వైద్యురాలి డాక్టర్ నమ్రతపై ఫిర్యాదు చేశారు. ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులకు సృష్టి ఫెర్టిలిటీ ఆసుపత్రి చేస్తున్న మోసాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వచ్చాయి. వారి వద్ద నుంచి రూ. 20 నుంచి 40 లక్షల వరకు నగదును డాక్టర్ నమ్రతా వసూలు చేసినట్లు గుర్తించారు. ఇక అబార్షన్ కోసం వచ్చే మహిళలకు నగదు ఆశ చూపి.. వారి వద్ద నుంచి సైతం పిల్లలను కొనుగోలు చేసినట్లు సమాచారం. మొత్తం 86 మంది పిల్లలను విక్రయించడం ద్వారా.. రూ. 50 కోట్ల నగదు డాక్టర్ నమ్రతా సంపాదించినట్లు తెలుస్తుంది. ఈ మొత్తం నగదును హవాలా రూపంలో సేకరించింది. వీటితో భారీగా ఆస్తులు కొనుగోలు చేయడమే కాకుండా.. విదేశాలకు సైతం పెద్ద ఎత్తున హవాలా రూపంలో నగదు పంపినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. ఆ క్రమంలో పెద్ద మొత్తంలో నగదు చేతులు మారినట్లు వ్యవహారం బహిర్గమైంది. దీంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు రంగంలోకి దిగారు. హైదరాబాద్‌లో ఐదు చోట్ల, విజయవాడ, విశాఖపట్నంలో రెండు చోట్ల సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా పలు బ్యాంక్ అకౌంట్లతో పాటు సృష్టి రికార్డులను సైతం స్వాధీనం చేసుకున్నారు. పిల్లలు లేని జంటలను లక్ష్యంగా చేసుకుని డాక్టర్ నమ్రతా వ్యవహారాలు నడిపినట్లు ఈడీ అధికారులు గుర్తించారు.

# బాలిక కిడ్నాప్, అత్యాచారం కేసులో 32 ఏళ్ల జైలు

**నల్లగొండ, అక్టోబర్ 22:** పోక్సో కోర్టు సంచలన తీర్పునిచ్చింది. మైనర్‌పై అత్యాచారం కేసులో దోషికి 32యేళ్ల జైలు శిక్ష విధించింది. శిక్షతోపాటు 75వేల రూపాయల జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు ఇంఛార్జీ జడ్జి రోజారమణి తీర్పును వెలువరించింది. 2022 లో నల్లగొండ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జరిగిన బాలిక కిడ్నాప్, అత్యాచారం కేసులో ఈతీర్పునిచ్చింది. వివరాల్లోకి వెళితే.. 2022 సెప్టెంబర్ 20న నార్కట్‌పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం కు చెందిన బాలిక నల్లగొండ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కిడ్నాప్‌నకు గురైంది. పోలీసుల విచారణలో పానగల్ కు చెందిన గురిజాలా చందు ఎత్తుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. దీంతో చందుపై అదే రోజు నల్లగొండ టూ టౌన్ పీఎస్ లో బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు పోలీసులు. దఫాలుగా కేసు విచారణ చేపట్టిన నల్లగొండ జిల్లా పోక్సో కోర్టు.. తుది తీర్పును బుధవారం వెలువరించింది. సాక్ష్యాలు విన్న తర్వాత తుది తీర్పు వెల్లడించిన న్యాయమూర్తి రోజారమణి.. నిందితుడు చందూను దోషిగా తేల్చింది.. అతనికి 32ఏళ్ల కారాగార శిక్ష విధించింది. 75వేల రూపాయల జరిమానా తోపాటు బాధితురాలికి రూ. 10 లక్షల పరిహారం ఇవ్వాలని తీర్పునిచ్చింది.

23-10-25 Samayam_Layout 1 10/23/2025 2:41 AM Page 3



# బకాయిలు అడిగితే బ్లాక్‌మెయిల్ చేసినట్టా?

- బ్లాక్ మెయిల్ చేస్తే చూస్తూ ఊరుకుంటామా?
- బిల్లులు చెల్లించలేని స్థితిలో కాంగ్రెస్ సర్కారు
- కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్



**హైదరాబాద్, అక్టోబర్ 22:** పెండింగ్ బకాయిలు అడిగితే బ్లాక్ మెయిల్ లాగా సీఎం రేవంత్‌రెడ్డి ఫీల్ అవుతున్నారని, కనీసం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇతరత్రా పెండింగ్ బిల్లులు చెల్లించలేని స్థితిలో కాంగ్రెస్ సర్కారు ఉన్నదని కేంద్రమంత్రి బండిసంజయ్ ఫైర్ అయ్యారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్య శ్రీ బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలరాస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. బకాయిలు చెల్లించాల్సిందే అంటూ పట్టుబడిన బండి సంజయ్.. ప్రభుత్వానికి పలు అంశాలపై ప్రశ్నల వర్షం కురిపించారు. బకాయిలు అడిగితే విజిలెన్స్ దాడులతో బ్లాక్ మెయిల్ చేస్తారా? విద్యార్థులు, యాజమాన్యాల భవిష్యత్తుతో చెలగాటమాడతారా? బ్లాక్ మెయిల్ చేస్తే చూస్తూ ఊరుకుంటామా? కమీషన్లు రావనే సాకుతో బకాయిలు చెల్లించడం లేదా? అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని కూడా కాలరాస్తారా? పదేపదే ఇచ్చిన మాటను తప్పే వాళ్లను ఏమనాలి? బీహార్ ఎన్నికలకు పైసలు ఇక్కడి నుండే పంపుతున్నారు కదా? విద్యార్థుల భవిష్యత్తు కోసం బకాయిలు చెల్లించలేరా? ఈసారి తక్షణమే బకాయిలు మొత్తం చెల్లించాల్సిందే.. లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు తప్పవు' అంటూ హెచ్చరించారు. విద్యార్థులు, యాజమాన్యాలతో కలిసి మంత్రులను రోడ్లపై తిరగనీయమని వార్నింగ్ ఇచ్చారు. యాజమాన్యాలూ..... ప్రభుత్వానికి భయపడి సమ్మె విరమిస్తే అంతే సంగతులు.. భవిష్యత్తులో ఎవరూ అండగా నిలబడే పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు. ఆరోగ్యశ్రీ బకాయిలపైనా రోడ్డెక్కడం తథ్యమని వెల్లడించారు. మంత్రులు ప్రతి పనికి కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఆ సొమ్మును కాంగ్రెస్ హైకమాండ్‌కు కప్పం కడుతున్నారంటూ బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాగా.. ఈరోజు ఉదయం హైదరాబాద్‌లోని నల్లకుంట శంకరమఠ్‌కు చేరుకున్న బండి సంజయ్.. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విదుశేఖర భారతి స్వామి ఆశీస్సులను కేంద్రమంత్రి అందుకున్నారు.

# గాలి మాటలతో ఎంతకాలం మోసం

- మాటలు ఘనం..పాలన ఆచరణలో శూన్యం
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్, అక్టోబర్ 22 :** రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనలు ఘనంగా ఉన్నప్పటికీ ఆచరణలో మాత్రం శూన్యం అని ఆయన అన్నారు. గాలి మాటలతో ప్రజలను ఎంతకాలం మోసం చేస్తారని హరీష్ రావు ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణ కోసం నియమించిన స్కావెంజర్లకు 9 నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం సిగ్గుమాలిన చర్య అని హరీష్ రావు పేర్కొన్నారు. చిన్న ఉద్యోగుల శ్రమను, కష్టాన్ని గౌరవించడం సర్కార్‌కు ఎందుకు సాధ్యం కాకపోతుందో విమర్శించారు. అలాగే, కాంగ్రెస్ పాలనలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు బెనిఫిట్స్ కోసం, స్కావెంజర్లు వేతనాల కోసం నెలలుగా ఎదురుచూస్తూ నరకయాతన అనుభవిస్తున్నారని హరీష్ రావు తెలిపారు. ఈ పరిస్థితి ద్వారా ప్రజలకు సేవలందించిన విశ్రాంత ఉపాధ్యాయులు, ఉద్యోగుల హక్కులు మానసికంగా హానికరంగా ఎదురవుతున్నాయని అన్నారు. మధ్యాహ్న భోజన పథకం కూడా ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఉన్నదని ఆయన విమర్శించారు. 'కేసీఆర్ ప్రారంభించిన సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం నిలిపివేయబడింది. మధ్యాహ్న భోజన పథకం బిల్లులు చెల్లించకుండా, అమలు గాలికి వదిలివేశారు. మీ సొంత శాఖలో ఉపాధ్యాయులు, ఉద్యోగుల వేతన సమస్యలు కనిపించడం లేదా?' అని హరీష్ రావు ప్రశ్నించారు. ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చి, ఆచరణలో గాలి మాటలకు గురి చేస్తే ఉద్యోగులను మోసం చేయడం అనైతికమని పేర్కొన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం నెలలుగా ఎదురుచూస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆవేదన వింటే మనస్సు చెలించిపోతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విశ్రాంత ఉపాధ్యాయులు, ఉద్యోగులకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. స్కావెంజర్ల 9 నెలల పెండింగ్ వేతనాలు కూడా తక్షణమే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వానికి ఆహ్వానించారు. ఈ పరిస్థితి ద్వారా సర్కార్ సొంత మాటల మాయాజాలంలో మిగిలిపోకుండా, ఉద్యోగుల హక్కులను గౌరవించాల్సిన అవసరం ఉందని హరీష్ రావు స్పష్టం చేశారు.

# జూబ్లీహిల్స్‌లో మద్దతు ఇవ్వండి

## కోదండరామ్‌ను కోరిన టీపీసీసీ చీఫ్



**హైదరాబాద్, అక్టోబర్ 22:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నిక నేపథ్యంలో రాజకీయ చర్చలు వేడెక్కాయి. ఈ క్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బుధవారం తెలంగాణ జన సమితి (టీజేఎస్) కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండ రామ్‌ను కలిశారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతు ఇవ్వాలన్న అంశంపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. కోదండరామ్‌తో జరిగిన సమావేశం అనంతరం టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఆవిర్భావంలో కోదండరామ్ పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఆయన నిస్వార్థంగా, నిజాయితీతో రాష్ట్ర సాధన కోసం కృషి చేశారని గుర్తుచేశారు. గత పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో ప్రజలకు ఎలా నిరంకుశంగా మారిందో అందరికీ తెలుసని మహేష్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఆ పాలన నుంచి విముక్తి కోసం కాంగ్రెస్, టీజేఎస్ సహా ప్రజాసంఘాలన్నీ కలిసి 2023 ఎన్నికల్లో పోరాడిన విషయాన్ని గుర్తు చేశారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంలో టీజేఎస్ సహకారం ఎంతో విలువైనది. దాన్ని మేము ఎప్పటికీ మరవం,' అని తెలిపారు. ఉద్యోగ నియామక రూపకల్పనలో కోదండరామ్ సలహాలు, సూచనలు ఎంతో విలువైనవని మహేష్ గౌడ్ అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పాలన కొనసాగుతుందని హామీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో యువ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని టీజేఎస్‌ను కోరారు. సీపీఐ, సీపీఎం, ఏఐఎంఐఎం మాదిరిగా టీజేఏసీ మద్దతు కూడా కోరినట్లు తెలిపారు. ఇక బీజేపీ నేతలపై తీవ్రంగా విరుచుకుపడ్డ ఆయన? 'కేంద్రమంత్రి స్థాయిలో ఉన్న బండి సంజయ్ ఏమి మాట్లాడుతున్నారో తనకే అర్థమవుతున్నదా? మత విద్వేషాలు రెచ్చగొట్టి, సెంటిమెంట్లు రాజేసి లబ్ది పొందాలన్నదే బీజేపీ పన్నాగం,' అని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మతవాద శక్తులకు బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని వ్యాఖ్యానించారు. మిత్రపక్షాలతో ఇచ్చిన మాటను కాంగ్రెస్ నిలబెట్టుకుంటుందని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన కొనసాగుతుందని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.

# రవాణాశాఖలో ఏఐ అమలు

- షోరూముల్లోనే వాహన రిజిస్ట్రేషన్ల పరిశీలన
- ఢిల్లీ కాలుష్యం దృష్ట్యా హైదరాబాద్‌పై ప్రత్యేక దృష్టి
- అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్




హైదరాబాద్, అక్టోబర్ 22: ఢిల్లీలో కాలుష్యం ఎలా ఉందో అందరం చూస్తూనే ఉన్నామని.. అలాంటి పరిస్థితులు హైదరాబాద్‌లో రాకుండా ప్రణాళికలు చేపట్టినట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రవాణాశాఖ కార్యాలయాల్లో మధ్యవర్తులు లేకుండా చేస్తాం. ఈ శాఖలో ఏఐ వినియోగాన్ని మరింత పెంచాలని నిర్ణయించాం. ఎలక్ట్రిక్ వాహనాలపై రూ.577 కోట్ల పన్ను మినహాయింపు ఇచ్చాం. దీంతో ఆ వాహనాల విక్రయాలు 0.03 శాతం నుంచి 1.30 శాతానికి పెరిగాయి. వాహన సారథి పోర్టల్‌ను పూర్తిగా అందుబాటులోకి తెచ్చాం. రాష్ట్రంలో వాహనాల సంఖ్య 1.70 కోట్లకు చేరింది. షోరూమ్‌లోనే వాహనాల రిజిస్ట్రేషన్ చేసే అంశంపై ఆలోచన చేస్తున్నాం. ప్రజలు సహకరిస్తేనే.. ట్రాఫిక్ కష్టాలు, కాలుష్యం తగ్గుతుందని మంత్రి పొన్నం అన్నారు. ఇకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ట్రాన్స్‌పోర్ట్ చెక్‌పోస్టులను తక్షణమే మూసివేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఆర్టీఏ చెక్ పోస్టుల రద్దు చాలా పెద్ద నిర్ణయమని పేర్కొన్నారు. చెక్ పోస్టుల విషయంలో మరింత పారదర్శకత తీసుకొస్తామని.. ఇందులో భాగంగానే ప్రస్తుతమున్న ఆర్టీఏ చెక్ పోస్టులను రద్దు చేసినట్లు తెలిపారు. ప్రతి ఆర్టీఏ కార్యాలయంలో సిమ్యులేటర్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. రవాణా వ్యవస్థలో ఏఐ సేవలు మరింత వినియోగిస్తామని స్పష్టం చేశారు. బుధవారం రవాణా శాఖపై సంబంధిత అధికారులతో మంత్రి పొన్నం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం ఏ విధంగా ఉందో అందరం చూస్తున్నామని.. అలాంటి పరిస్థితి హైదరాబాద్‌కు రావొద్దని అన్నారు. ప్రజలు సహకరిస్తేనే ట్రాఫిక్ కష్టాలు, కాలుష్యం తగ్గుతుందన్నారు. రోడ్డు భద్రతపై విద్యార్థులు, ప్రజలు, వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామని.. రూల్స్ అతిక్రమిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వొద్దని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. వాయు కాలుష్యాన్ని తగ్గించాలనే లక్ష్యంలో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాలకు రాయితీలు ఇస్తున్నామని.. ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. వాహనాల స్క్రాపింగ్ విషయంలో కొత్త పాలసీ తీసుకొస్తున్నామని చెప్పారు. వాహనాల స్క్రాపింగ్‌ను ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు యోచిస్తున్నామన్నారు.

# గోండు బెబ్బులి కుమ్రం : కేటీఆర్

**హైదరాబాద్, అక్టోబర్ 22:** ఆదివాసీ యోధుడు.. తిరుగుబాటు వీరుడు.. గోండు బెబ్బులి కుమ్రం (కొమురం) భీమ్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘన నివాళులర్పించారు. బీఆర్‌ఎస్ హయాంలో, కేసీఆర్ నేతృత్వంలో కుమ్రం భీమ్ ఇచ్చిన జల్, జంగల్, జమీన్ నినాదమే స్ఫూర్తిగా పాలన అందించామని గుర్తుచేశారు. వారి ఆశయాల సాధన దిశగా పయనించామని తెలిపారు. ఎస్టీ గురుకులాలు, కాలేజీల సంఖ్య పెంచడం, అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ అందించడం, సీఎంఎస్టీఈఐ స్కీం ద్వారా గిరిజన బిడ్డలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం.. కుమ్రం భీమ్ స్ఫూర్తిగా ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ హయాంలో ఆసిఫాబాద్ జిల్లాకు కుమ్రం భీమ్ పేరు పెట్టుకున్నందుకు, జోడేఘాట్‌లో సుందరమైన స్మృతి వనాన్ని ఏర్పాటు చేసినందుకు, హైదరాబాద్ మహానగరంలో కుమ్రం భీమ్ పేరిట ఆదివాసీ భవనాన్ని నిర్మించినందుకు గర్విస్తున్నామన్నారు. అస్తిత్వ పోరాటాలకు ప్రతీకగా నిలిచిన కుమ్రం భీమ్‌కు జోహార్లు తెలిపారు.



# నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

## బీసీ రిజర్వేషన్లు..స్థానిక ఎన్నికలపై చర్చ ● కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం

**హైదరాబాద్, అక్టోబర్ 22:** తెలంగాణ మంత్రి వర్గం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాయలంలో సమావేశం కానుంది. మధ్యాహ్నం 2 గంటలకు సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. ఈ కేబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు భవిష్యత్ కార్యాచరణపై కేబినెట్ చర్చించనుంది. దీంతో ఇటీవల భేటీలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఇద్దరు పిల్లల నిబంధన ఆర్డినెన్సుకు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. అలాగే, ఎస్ఎల్‌బిసి పునరుద్ధరణ పనులు, ఎస్ఆర్ఎస్‌పి రెండో దశకు రాంరెడ్డి దామోదర రెడ్డి పేరు, కాళేశ్వరం పునరుద్ధరణ సహా పలు ప్రాజెక్ట్ పనుల పై మంత్రి వర్గం చర్చించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలపై గురువారం జరిగే సమావేశంలో మంత్రి వర్గం తుది నిర్ణయం తీసుకోనుంది. పాత పద్దతిలో ఎన్నికలకు వెళ్లాలా? లేదా 42 శాతం రిజర్వేషన్లతో వెళ్లాలా? అనేది దానిపై కేబినెట్ చర్చించనుంది. కాగా ఇప్పటికే ఈ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయనిపుణ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని న్యాయస్థానాల్లో కొట్లాడేందుకు రేవంత్ సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మరో ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో విజయం సాధించేందుకు.. ప్రజలను తమ వైపు తిప్పుకునేందుకు కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీని అమలు చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇంతకు ఏ పథకం అమలు చేస్తారన్న దానిపై ఇంకా క్లారిటీ రాలేదు. అయితే రాష్ట్ర మంత్రి వర్గం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుదనేది ఆసక్తిగా మారింది.

# మాగంటి సునీత నామినేషన్ సక్రమమే

## తిరస్కరించాలన్న అభ్యర్థనను తోసిపుచ్చిన ఈసీ



**హైదరాబాద్, అక్టోబర్ 22:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి మాగటి సునీత నామినేషన్ సక్రమంగానే ఉందని ఈసీ ధృవీకరించింది. ఆమె నామినేషన్‌పై అభ్యంతరాలను కూడా తోసిపుచ్చింది. జూబ్లీహిల్స్‌లో విజయం సాధించేందుకు అధికార కాంగ్రెస్, సిట్టింగ్ సీట్‌లో మళ్లీ పాగా వేసేందుకు ప్రతిపక్ష బీఆర్ఎస్ హోరాహోరీగా తలపడుతున్నాయి. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఆమె పిల్లలు సైతం ఎన్నికల ప్రచారం సాగిస్తున్నారు. ఈ సమయంలో దివంగత నాయకుడు మాగంటి గోపీనాథ్ మొదటి భార్య తనయుడు ప్రద్యుమ్న బిగ్ ట్విస్ట్ ఇచ్చారు. సునీత, మాగంటి గోపీనాథ్ అసలు భార్యా భర్తలే కాదని ఆరోపించారు. వీరిద్దరూ పెళ్లి చేసుకోలేదని, లివ్ ఇన్ రిలేషన్‌లో ఉన్నారంటూ బాంబ్ పేల్చారు. ఎన్నికల కమిషన్‌కు సునీత ఇచ్చిన అఫిడవిట్‌ను రద్దు చేయాలన్నారు. ఈ మేరకు ఈసీకి ప్రద్యుమ్న వినతి పత్రం అందజేశారు. బుధవారం నాడు ఇదే అంశంపై మీడియాతో మాట్లాడిన ప్రద్యుమ్న.. సునీత మాగంటి గోపీనాథ్ భార్య కాదన్నారు. తన తల్లి మాలినితో గోపీనాథ్‌కు విడాకులు కాలేదని ప్రద్యుమ్న చెప్పుకొచ్చారు. అంతేకాదు.. విడాకులు అవకుండానే గత ఎన్నికల సమయంలోనూ గోపీనాథ్ తన అఫిడవిట్‌లో భార్య స్థానంలో సునీత పేరును పేర్కొన్నట్లు ఆరోపించారు. ఈ అంశంపై ఈసీ చర్యలు తీసుకోవాలని ప్రద్యుమ్న కోరారు. కాగా, ఈ వ్యవహారంపై స్పందించిన ఎలక్షన్ కమిషన్.. మాగంటి గోపీనాథ్‌కు సునీత రెండో భార్య అవునా కాదా అనే విషయాన్ని తేల్చాల్సిన బాధ్యత తమది కాదని స్పష్టం చేసింది. ఈ వ్యవహారం కోర్టులో తేల్చుకోవాల్సి ఉంటుందని ఎన్నికల సంఘం అధికారులు పేర్కొన్నారు. దీంతో మాగంటి సునీత నామినేషన్‌కు లైన్ క్లియర్ అయ్యింది. అంతేకాదు.. ఆమె వేసిన నామినేషన్లను ఈసీ ఆమోదించింది.

# రాజన్న దర్శనాలను నిలిపేసిన అధికారులు



**వేములవాడ, అక్టోబర్ 22:** కార్తీక మాసం కావడంతో వేములవాడ రాజన్నకు భక్తుల తాడికి విపరీతంగా పెరిగింది. అయితే ఉదయం నుంచి స్వామివారికి మొక్కులు చెల్లించుకునే క్రమంలో తలనీలాలు సమర్పించుకొని దర్శనానికి రాగా బంద్ చేసినట్లుగా భద్రతా సిబ్బంది వెల్లడించడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తంచేశారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని చాలా ప్రాంతాల నుంచి వచ్చామని భక్తులు వెల్లడించారు. ఉదయం స్వామివారికి అభిషేకం చేసుకునే భక్తులకు మాత్రం అనుమతినివ్వగా భక్తుల సంఖ్య పెరిగిపోతుండడంతో ఆలయంలో రేకుల షెడ్డు తొలగించే పనుల్లో భాగంగా బంద్ చేసినట్లుగా ఆలయ అధికారులు వెల్లడించారు. ప్రచార సాధనాలు పెరిగాయని, ముందస్తు సమాచారం ఇచ్చి ఆలయాన్ని మూసివేస్తే బాగుంటుంది కదా అని భక్తుల అభిప్రాయపడ్డారు. ఒక్కసారిగా భక్తులు ఉత్తర ద్వారం వద్ద చేరుకొని ఉన్న కాస్త భక్తులైన దర్శించుకునేందుకు అనుమతి ఇవ్వాలని అధికారులను ప్రాధేయపడ్డారు. అధికారుల ఆదేశాల మేరకే భక్తులను నిలిపివేశామని భద్రత సిబ్బంది వెల్లడించడంతో గంటల తరబడి భక్తులు అవకాశం కోసం ఎదురు చూశారు. ఇక చేసేదేమీ లేక కొందరు భక్తులు బయట నుండే స్వామి వారికి దండం పెట్టి వెను తిరిగారు. మరోవైపు ఆలయంలో భక్తుల దర్శనాల నిలిపివేతపై స్పష్టమైన ప్రకటన ఇప్పటివరకు అధికారికంగా ఇవ్వకపోగా, గందరగోళాల మధ్య భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

23-10-25 Samayam_Layout 1 10/23/2025 2:41 AM Page 4



## సంపాదకీయం




# కాలుష్యకారక పరిశ్రమలను నిలువరించాల్సిందే!

పరిశ్రమలు పెట్టుబడుల వేటలో కాలుష్యం గురించి పాలకులు పట్టించుకోవడం లేదు. పెట్టుబడులు వస్తున్నాయని, ఉపాధి,ఉద్యోగాలు దక్కుతున్నాయని ఊదరగొడుతున్నారు. దీపావళి టపాసులకే వాయు కాలుష్యం తట్టుకోలేక పోతున్నాం. ఈక్రమంలో కాలుష్యకారక పరిశ్రమల స్థాపనలో ఆలోచన చేయాల్సి ఉంది. రాష్ట్రంలో తీరప్రాంతం, సెజ్‌లో ఏర్పాటైన ఔషధ, రసాయన పరిశ్రమలతో ఆ పరిసర ప్రాంత ప్రజలకు పీల్చే గాలి, తాగే నీరు ప్రమాదకరంగా మారాయి. ప్రాణాంతక వ్యాధులకు అవి కేంద్రంగా వున్నాయి. పర్యావరణ పరిరక్షణ బాధ్యతను అటు ప్రభుత్వమూ, ఇటు పరిశ్రమాధిపతులు పూర్తిగా వదిలేశారు. కోట్ల విలువైన రాయితీలు, సదుపాయాలు కల్పించి పరిశ్రమాధి పతులకు లాభాలు సమ కూర్చడం పైనే ప్రభుత్వాలు శ్రద్ధ చూపుతున్నాయి. ఆ పరిశ్రమలకు భూములిచ్చిన రైతులు, ఉపాధి కోల్పోయిన పేదలు, వృత్తిదారులను విస్మరించాయి. ఇప్పటికే ఉప్పాడ కార్మికులు సముద్రంలో కలుస్తున్న కాలుష్యాన్ని నిలిపివేయాలంటూ పాలకులను నిలదీసారు. చేపలవేట సాగడం లేదని అంటున్నారు. దీనిపై డిప్యూటి సిఎం పవన్ కళ్యాణం చొరవ తీసుకుని సమస్య పరిస్కారం కోసం ప్రయత్నిస్తున్నారు. ఇప్పుడు తాజాగా అనకాపల్లి సెజ్ ఏర్పాటుపై మత్స్యకారులు ఆందోళనకు దిగారు. ప్రభుత్వం ఉంది ప్రజల ప్రాణాలను కాపాడడానికే గానీ తీయడానికి కాదని వారు అంటున్నారు. బల్క్ డ్రగ్ పార్క్‌ను వ్యతిరేకిస్తూ మత్స్యకారులు చేపట్టిన దీక్ష 39వ రోజుకి చేరుకుంది. నిజానికి ప్రభుత్వాలు ప్రజల ప్రాణాలను కాపాడాలి అంతేగానీ తీయకూడదు. ఎన్నికలకు ముందు బల్క్ డ్రగ్ పార్క్‌తో క్యాన్సర్, పిల్లలకు వైకల్యం వస్తుందని మంత్రి అనిత చెప్పారు. ఇప్పుడేమో ఇలా చేస్తున్నారు. అనితకు ఇది న్యాయమా?. చేతకాకపోతే రాజకీయాల నుంచి తప్పుకోండి..అంటూ మత్స్యకారులు డిమాండ్ చేస్తున్న తీరును ఆలోచించాలి. మా జీవితాలు నాశనం అవుతున్నాయి. ప్రాణాలు పోయినా ఫర్వాలేదు. కానీ, బల్క్ డ్రగ్ పార్క్‌ను కట్టనివ్వం అన్న మాటకు కట్టుబడి దీక్షలు చేస్తున్నారు. రాష్ట్రంలో లక్షల కోట్ల పెట్టుబడులతో వచ్చే పరిశ్రమల్లో వేలాది మందికి ఉపాధి కలగనుందని ప్రభుత్వం చెబుతున్న మాటలను ప్రజలు విశ్వసించడం లేదనడానికి ఇదో నిదర్శనం మాత్రమే. పైగా ఆ పరిశ్రమల ఏర్పాటు కోసం జరిగే ప్రజాభిప్రాయ సేకరణను రద్దు చేయాలన్న డిమాండ్‌పై ఏకమవడం నూతన పరిణామం. ఉపాధి పేరుతో మోసగించి కార్పొరేట్లు, పెట్టుబడిదారులకు లబ్ది చేకూర్చాలన్న ప్రభుత్వ పెద్దల ఆరాటానికి ప్రజా పోరాటాలు బ్రేకులు వేస్తున్నాయి. పోలీసు బలగాలతో ప్రజలను భయపెట్టేందుకు యత్నించినా చాలా ప్రాంతాల్‌ఓ తిరగబడుతున్నారు.ప్రజల ఆగ్రహం ముందు అణచివేత, నిర్బంధ చర్యలు సాగవని జన సమూహాలు పాలకులను హెచ్చరిస్తున్నాయి. బల్క్ డ్రగ్ ఒక్కటే కాదు ఎక్కడ భూ సేకరణ జరిగినా రైతులు తిరగబడుతున్నారు. పరిశ్రమలకు ఒకనాడు భూములిచ్చిన రైతులు ఇపుడు అడుక్కు తింటున్నారు. భూములిచ్చి, ఉపాధి లేక బతుకు తెరువుకు ఊరూవాడా తిరుగుతున్న రైతులు, పేదలు, మత్స్యకారులు, చేతివృత్తిదారులకు అనేక చేదు అనుభవాలున్నాయి. తెలంగాణ, ఆంధ్రా అన్న తేడా లేకుండా పరిశ్రముల, రోడ్లు, ప్రాజెక్టులకు భూములు లాక్కోవడం వారిని వదిలివేయడం ప్రభుత్వాలకు అలవాటుగా మారింది. పోలవం బాధితులు, మల్లన్నసాగర్ బాధితులు ఇదే కోవలోకి వస్తారు. ఈ క్రమంలోనే ప్రైవేటు పరిశ్రమల ఏర్పాటుకు వ్యతిరేకంగా నిరసన రూపంలో ప్రజాభిప్రాయ సేకరణలో తెలియ జేస్తున్నారు. అనకాపల్లి జిల్లాలోని సక్కపల్లి మండలంలో బల్క్ డ్రగ్ పార్కు వద్దంటే వద్దని ప్రజలు భీష్మించుకున్నారు. అయినా ప్రభుత్వం పెడచెవిన పెడుతోంది. ప్రజలు కాలుష్య నియంత్రణ మండలి ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ సదస్సులో తమ అభ్యంతరం తెలిపారు. రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రాతినిధ్యం వహిస్తున్న పాయకరావుపేట నియోజకవర్గంలోని నక్కపల్లి ప్రాంతంలో ఏర్పాటు కానున్న ఈ పరిశ్రమలను ప్రజలు వ్యతిరేకిస్తుంటే, పెట్టి తీరాలని ప్రభుత్వం మొండిగా వుంది. ఆ ఆలోచన విరమించుకొనేలా ఒత్తిడి పెంచాలని నిర్వాసితులు, బాధిత మత్స్యకారులు ఆందోళనలు కొనసాగిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం ఆ ప్రాంత పర్యటనకు వెళ్లిన మంత్రి వాహనం ముందు తాటిచెట్టు అడ్డంపెట్టి మరీ పోరాడారు. ప్రజాపోరాటంతో తాత్కాలికంగా పనులు నిలిపివేస్తున్నట్టు మంత్రి ప్రకటించాల్సి వచ్చింది. ఇదే క్రమంలో ఆదానీకి చెందిన గంగవరం పోర్టు ధూళి, దుమ్ముతో భరించలేని కాలుష్యంతో బాధపడుతున్న ప్రజల్లో అంబూజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుపై ఆగ్రహం వెల్లువెత్తింది. గాలిని, నీటిని కలుషితం చేస్తున్నా పట్టించుకోవడం మానేశాయి. చివరకు కాలుష్య నియంత్రణ మండలి, ఫ్యాక్టరీల అధికారుల తనిఖీలపై ఆంక్షలు విధించి విచ్చలవిడితనానికి అవకాశం కల్పించాయి. విశాఖ నగర వాసుల ఆరోగ్యాలను కాలుష్యంతో దెబ్బ తీస్తున్న విశాఖపట్నం పోర్టు ట్రస్ట్, గంగవరం పోర్టును పర్యావరణ ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవడం లేదు. ఎన్టీపిసి కాలుష్యంతో మూల స్వయంవరం, సోమినాయుడుపాలెం ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు. పరవాడ ఫార్మా సిటీకి అనుకొనివున్న గ్రామాలు వాయు కాలుష్యంతో తల్లడిల్లుతున్నాయి. పరిశ్రమలు వ్యర్థ రసాయన జలాలను శుద్ధి చేయకుండా చెరువుల్లోకి విడిచిపెడుతున్నాయి. ర్యాంకీ యాజమాన్యానికి కాలుష్య నియంత్రణ అధికారులు నోటీసులు జారీ చేసినా? చర్యలేమీ తీసుకోలేదు. ముత్యాలమ్మపాలెం ఉప్పుటేరు కాలుష్యమయమైంది. అచ్యుతాపురం సెజ్ లోని వ్యర్థాలను శుద్ధి చేయకుండా పూడిమడక వాగులోకి వదిలేయడంతో చేపలు చనిపోయి మత్స్యకారులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. విచారణలో వ్యర్థాలను శుద్ధి చేయడంలేదని తేలడంతో నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నారు. ప్రజలకు హానికరంగా నిబంధనలు సవరించి కార్పొరేట్లకు ప్రయోజనం చేకూర్చడానికి సిద్ధపడింది. ప్రజల ఆరోగ్యాలు దెబ్బ తినకుండా వుండాలంటే పర్యావరణ ప్రమాణాలను పరిశ్రమలు పాటించేలా నిబంధనలు కఠినతరం చేయాలి. అలాగే కాలుష్యకారక పరిశ్రమలతో పర్యావరణాన్ని దెబ్బతీసే పరిశ్రమలను దూరం పెట్టడమే మంచిది.

# త్వరలోనే చోక్సీ అప్పగింత

**కీలక వ్యాఖ్యలు చేసిన బెల్జియం కోర్టు**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 22:** పంజాబ్ నేషనల్ బ్యాంకు కుంభకోణంలో పారిపోయిన వ్యాపారవేత్త, ఆర్థిక నేరగాడు మెహుల్ చోక్సీని భారత్‌ను తీసుకువచ్చేందుకు మార్గం సుగమమైంది. చోక్సీని భారత్‌కు అప్పగించే విషయంలో బెల్జియం కోర్టు బుధవారం కీలక వ్యాఖ్యలు చేసింది. భారత్, బెల్జియన్ చట్టాల ప్రకారం చోక్సీని భారత్‌కు అప్పగించడంలో ఎలాంటి అడ్డంకులు లేవని స్పష్టం చేసింది. బెల్జియంలోని ఆంట్వెర్ప్‌లోని ఒక కోర్టు తన తీర్పులో చోక్సీ నేరాలు భారత శిక్షాస్మృతిలోని సెక్షన్లు 120-, 201, 409, 420, 477కింద చట్టం ప్రకారం శిక్షార్హమైనవని తెలిపింది. చోక్సీపై మోసం, దుర్వినియోగం, ఫోర్జరీ అభియోగాలు బెల్జియన్ చట్టం ప్రకారం కూడా శిక్షార్హమైనవని కోర్టు స్పష్టం చేసింది. ఛోక్సీ బెల్జియం పౌరుడు కాదని గుర్తుచేసింది. నేరాలు 2016 డిసెంబర్ 31.. ఒకటి జనవరి 2019 మధ్య భారత్‌లో జరిగాయని.. బెల్జియన్ చట్టం ప్రకారం ప్రాసిక్యూషన్ కాలపరిమితికి లోబడి ఉండదని తీర్పు స్పష్టం చేసింది. అయితే, భారత్ ఆదేశాలకు తనను ఆంటిగ్వా నుంచి కిడ్నాప్ చేశారంటూ చోక్సీ చేసిన వాదలను కోర్టు తోసిపుచ్చింది. ఆరోపణలకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేవంటూ కొట్టిపడేసింది. చోక్సీ అప్పగింత అనంతరం అతడిని ఉంచే జైలుకు



సంబంధించి భారత ప్రభుత్వం అందించిన వివరాలను ఈ సందర్భంగా కోర్టు ప్రస్తావించింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ నుంచి తీసుకున్న దాదాపు రూ.13 వేల కోట్ల రుణాలను ఎగ్గొట్టిన చోక్సీ, మేనల్లుడు నీరవ్ మోదీ దేశం విడిచి పారిపోయారు. చోక్సీ ఆంటిగ్వా బార్బుడాకు పారిపోగా.. నీరవ్‌మోదీ లండన్‌లో ఉంటున్నాడు. ఇటీవల అంట్వర్ప్‌లోని కోర్టు చోక్సీని భారత్‌కు అప్పగించేందుకు ఆమోదం తెలిపింది. భారత్‌కు చోక్సీని అప్పగిస్తే ఆయనను ముంబయిలోని ఆర్థర్ రోడ్ జైలులోని బ్యారక్ నెంబర్ 12లో ఉంచుతామని అధికారులు కోర్టుకు హామీ ఇచ్చారు. బ్యారక్ దాదాపు 46 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంటుందని.. రెండు సెల్‌లు, ప్రైవేట్ టాయిలెట్ సౌకర్యాలు ఉన్నాయని.. వైద్య సహాయం ఉంటుందని అధికారులు తెలిపారు. అయితే, తాను అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్నానని.. సరైన చికిత్స అందదని చోక్సీ చేసిన వాదనలు కోర్టు తోసిపుచ్చింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను రూ.13వేలకోట్లకుపైగా మోసం చేసి చోక్సీ, నీరవ్ మోదీ దేశం విడిచి పరారయ్యారు. కేంద్ర దర్యాప్తు సంస్థలు ఆయనను భారత్‌కు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. భారత్ విజ్ఞప్తి మేరకు బెల్జియం పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత భారత్ ఆంట్వెర్ప్ కోర్టులో భారత్‌కు అప్పగించాలని పిటిషన్ వేసింది. ఆ తర్వాత చోక్సీ పలుసార్లు బెయిల్ పిటిషన్లు దాఖలు చేయగా కోర్టు తిరస్కరిస్తూ వచ్చింది. హెూం వ్యవహారాల మంత్రిత్వశాఖ గతంలో చోక్సీ నిర్బంధం, ఆరోగ్య సంరక్షణ విషయంలో బెల్జియంకు పలు హామీలు ఇచ్చింది.

# భారత్‌పై సుంకాలు తగ్గించే యోచన

**ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై అమెరికా ఆసక్తి**

**వాషింగ్టన్,అక్టోబర్ 22:** సుంకాలను తగ్గించేందుకు భారత్ అమెరికాల మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం కుదరనుంది. దీర్ఘకాలంగా నిలిచిపోయిన వాణిజ్య ఒప్పందానికి భారత్-అమెరికాలు చాలా దగ్గరగా ఉన్నాయని, దీంతో భారత దిగుమతులపై అమెరికా సుంకాలు 50శాతం నుండి 15 నుండి 16శాతానికి తగ్గనున్నాయని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఇంధనం, వ్యవసాయంపై ఆధారపడిన ఈ ఒప్పందంతో, క్రమంగా భారత్ రష్యా నుండి ముడి చమురు దిగుమతులు తగ్గించుకునే అవకాశం ఉందని తెలిపాయి. సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ ఈ అంశంపై బుధవారం జాతీయ మీడియాలో ఒక కథనం ప్రచురితమైంది. అమెరికాతో చర్చల్లో భాగంగా, జన్యుపరంగా మార్పులు చేయని మొక్కజొన్న, సోయామిల్ దిగుమతులను పెంచడానికి భారత్ అనుమతించే అవకాశం ఉందని ఆ కథనం పేర్కొంది. ఈ ఒప్పందంలో సుంకాలు మరియు మార్కెట్ యాక్సెస్‌ను క్రమానుగతంగా సమీక్షించే యంత్రాంగం కూడా ఉండవచ్చని తెలిపింది. ఈ నెలలో జరగనున్న ఏసియన్ శిఖరాగ్ర సమావేశంలో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసే అవకాశం ఉందని నివేదించింది. భారత వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ, వైట్‌హౌస్ స్పందించాల్సి వుంది. మంగళవారం భారత ప్రధాని మోడీతో మాట్లాడానని, ఎక్కువగా వాణిజ్యంపై దృష్టిసారించానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు. ఇంధనంపై కూడా చర్చలు జరిపామని ఆయన అన్నారు. రష్యా నుండి భారత్ చమురు కొనుగోళ్లను పరిమితం చేస్తుందని మోడీ తనకు హామీ ఇచ్చారని చెప్పుకొచ్చారు. అయితే ట్రంప్, తాను చర్చలు జరిపామని మోడీ కూడా స్పష్టం చేశారు. చర్చలకు సంబంధించిన వివరాలు వెల్లడించలేదు.

# రూపాయి బలోపేతానికి ఆర్‌బీఐ చర్యలు



**న్యూఢిల్లీ, అక్టోబర్ 22 :** అమెరికా కఠిన నిర్ణయాలు, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో తీవ్ర ఒత్తిడికి గురవుతున్న భారత రూపాయికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాఅండగా నిలిచింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ మరింత దిగజారకుండా నిరోధించేందుకు భారీ ఎత్తున చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఆగస్టు నెలలో ఏకంగా 7.69 బిలియన్ అమెరికన్ డాలర్లను (సుమారుగా రూ.67 వేల కోట్లు) మార్కెట్లో విక్రయించినట్లు ఆర్బీఐ తన తాజా బులెటిన్‌లో వెల్లడించింది. ఇటీవల డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో 88కి పడిపోయింది. ఆగస్టు నెలలో రూపాయి విలువ 1.6 శాతం వరకు క్షీణించడంతో కేంద్ర బ్యాంక్ జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. సాధారణంగా మార్కెట్లో డాలర్‌కు డిమాండ్ పెరిగినప్పుడు రూపాయి బలహీనపడుతుంది. అలాంటప్పుడు ఆర్బీఐ తన విదేశీమారక నిల్వల నుంచి డాలర్లను అమ్ముతుంది. దాంతో మార్కెట్లో డాలర్ల సరఫరా పెరిగి, రూపాయి విలువ స్థిరపడుతుంది. జూలై నెలతో పోలిస్తే ఆగస్టులో ఆర్బీఐ విక్రయించిన డాలర్లు ఏకంగా మూడు రెట్లు అధికం కావడం గమనార్హం. మార్కెట్లో తీవ్రమైన అనిశ్చితి ఉన్నప్పుడు మాత్రమే తాము జోక్యం చేసుకుంటామని ఆర్బీఐ స్పష్టం చేసింది. ఒకవైపు డాలర్లను విక్రయిస్తూనే మరోవైపు ఆర్బీఐ వ్యూహాత్మకంగా బంగారం నిల్వలను పెంచుకుంటోంది. రెండు నెలల విరామం తర్వాత సెప్టెంబర్‌లో కొత్తగా 200 కిలోల పసిడిని కొనుగోలు చేసింది.దాంతో ఆర్బీఐ దగ్గరున్న మొత్తం బంగారం నిల్వలు 880.18 టన్నులకు చేరాయి. వాటి విలువ సుమారు రూ. 8.36 లక్షల కోట్లుగా ఉంది. ఏ దేశ కేంద్ర బ్యాంకు వద్దనైనా బంగారం నిల్వలు ఎక్కువగా ఉంటే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ, కరెన్సీపై అంతర్జాతీయంగా నమ్మకం పెరుగుతుంది. సంక్షోభ సమయాల్లో బంగారం సురక్షితమైన ఆస్తిగా పనిచేస్తుంది. విదేశీ మారక నిల్వల్లో డాలర్ల వంటి కరెన్సీలు ఉన్నప్పటికీ, బంగారం నిల్వలు ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వాన్ని ఇస్తాయి. అధిక బంగారం నిల్వలు దేశ రేటింగ్ మెరుగుపడటానికి కూడా దోహదపడతాయి. తద్వారా తక్కువ వడ్డీకే అంతర్జాతీయ రుణాలు పొందే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఆర్బీఐ చేపడుతున్న ద్వంద్వ వ్యూహం రూపాయిని బలోపేతం చేయడానికేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

# బంగారం వెండి ధరల్లో దిద్దుబాటు

**బంగారం 9వేలు.వెండి 7వేల తగ్గుదల**

**హైదరాబాద్, అక్టోబర్ 22:** రికార్డు ధరలతో ఇటీవల ఆకాశాన్నంటిన బంగారం, వెండి ధరలు తాజాగా దిగొస్తున్నాయి. హైదరాబాద్‌లో బుధవారం పసిడి ధర భారీగా పడిపోయింది. క్రితం రోజుతో పోలిస్తే దాదాపు రూ.9వేలకు పైగా తగ్గడం గమనార్హం. అటు వెండి ధర కూడా దిగొచ్చింది. బుధవారం సాయంత్రం 5 గంటల సమయానికి హైదరాబాద్ మార్కెట్‌లో 24 గ్రాముల మేలిమి 10



గ్రాముల పుత్తడి ధర రూ.1,25,250కి పడిపోయింది. 22 క్యారెట్ల ధర రూ.1,14,843గా ఉంది. ఇక వెండి ధర దాదాపు రూ.7వేలు తగ్గింది. నేడు కేజీ వెండి ధర రూ.1,58,000 పలుకుతోంది. వెండి ధర వారం రోజుల్లో దాదాపు రూ.28వేలు తగ్గింది. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 4,022 డాలర్లకు పడిపోయింది. వెండి ధర 47.84 డాలర్లకు చేరింది. ఇటీవల రికార్డు గరిష్ఠాలకు చేరిన బంగారం, వెండి లోహాల్లో మదుపర్లు లాభార్జనకు దిగడం, అమెరికా డాలర్ బలోపేతం కావడం, అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు కాస్త ఉపశమించడం ఇందుకు కారణమని బులియన్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# అమెజాన్‌లో భారీగా ఉద్యోగాల కోత

**రోబోలతో పని చేసేలా ప్లానింగ్**

**వాషింగ్టన్, అక్టోబర్ 22:** 2033నాటికి అమెజాన్ ఐదులక్షల మంది ఉద్యోగులను రోబోలతో భర్తీ చేయనుంది. అంతర్గత పత్రాలు, సమీక్షించిన ఇంటర్వ్యూలను ఉదహరిస్తూ జాతీయ మీడియా మంగళవారం ఈ అంశంపై ఒక నివేదికను ప్రచురించింది. 2027 నాటికి యాంత్రీకరణ 1,60,000 అదనపు ఉద్యోగాలను నివారించగలదని సంస్థ విశ్వసిస్తోందని పేర్కొంది. దీంతో అమెజాన్ ఉద్యోగుల నియామకాల వేగాన్ని తగ్గించనుందని నివేదిక తెలిపింది. అమెజాన్ రోబోటిక్స్ బృందం కంపెనీ మొత్తం కార్యకలాపాల్లో 75శాతం యాంత్రీకరణను పరిశీలిస్తున్నట్లు వెల్లడించింది. ఈ చర్య ఇప్పటి నుండి 2027 వరకు సంస్థ 12.6 బిలియన్ డాలర్లు (సుమారు 1105 కోట్లు ) ఆదా చేసేందుకు అనుమతిస్తుంది. వినియోగదారులకు అందించే ఒక్కో వస్తువుపై 30 సెంట్లు ఆదా చేయగలదని పేర్కొంది.





# మహిళలను ఉగ్రకుట్రలోకి లాగే యత్నం

**ఉగ్రవాదంపై జైషే ఆన్‌లైన్ కోర్సులకు ప్లాన్**

**పలు జాతీయ మీడియాల్లో కథనాలు**

**ఇస్లామాబాద్, అక్టోబర్ 22:** మహిళలను మతపరమైన ఉగ్రవాదంలోకి లాక్కొచ్చేందుకు జిహాదీ గ్రూపులు కొత్త స్కెచ్ వేస్తున్నాయి. దీంతో తమ ఉగ్రముతాను విస్తరించాలన్న కుట్రలతో పనిచేస్తున్నట్లు సమాచారం. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ జరిపిన 'ఆపరేషన్ సిందూర్' అనంతరం తమ నెట్‌వర్క్‌ను విస్తరించుకునేందుకు తొలిసారి ప్రత్యేకంగా జైషే మహిళా బ్రిగేడ్‌ను ఏర్పాటు చేసినట్లు ఇటీవల నిఘా వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో కొత్తగా ఏర్పాటైన జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థ మహిళలకు ఉగ్రవాదంపై ఆన్‌లైన్ కోర్సులు నిర్వహించనున్నట్లు నిఘా వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు తెలిపాయి. ఈ కోర్సుకు 'తౌఫత్ అల్ ముమినాత్'గా పేరు పెట్టినట్లు తెలుస్తోంది. జైషే చీఫ్ మసూద్ అజార్ చె÷-లలెళ్లు సాదియా అజార్, సమైరా అజార్ దీనికి నాయకత్వం వహిస్తున్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో బహవల్‌పూర్‌లోని జైషే ప్రధాన కేంద్రంపై భారత్



బాంబులు జారవిడిచిన సంగతి తెలిసిందే. ఆ దాడుల్లో మసూద్ అజార్ కుటుంబానికి చెందిన 10 మంది మృతి చెందారు. మృతుల్లో మసూద్ బావ, సాదియా భర్త యూసఫ్ అజార్ కూడా ఉన్నాడు. కాగా మసూద్ మరో సోదరి సమైరా భర్త.. పుల్వామా ఉగ్రదాడి కుట్రదారు ఉమర్ ఫరూక్ గతంలో భారత భద్రతా దళాల ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. ప్రస్తుతం వీరిరువురూ మహిళా బ్రిగేడ్ సభ్యులకు ఆన్‌లైన్ కోర్సులో మతపరమైన, జిహాద్‌కు సంబంధించిన పాఠాలను బోధించనున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. ఇతర మహిళలను కూడా ఉగ్రవాదం వైపు ఆకర్షించడానికి ఈ బ్రిగేడ్ సభ్యులు పని చేస్తున్నట్లు తెలిపాయి. ఈ మహిళ బ్రిగేడ్‌లో జైషే కమాండర్ల భార్యలతో పాటు బహవల్‌పూర్, కరాచీ, ముజఫరాబాద్, కోట్లీ, హరీపూర్ వంటి ప్రాంతాల్లో ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన మహిళలను సభ్యులుగా నియమించు కున్నట్లు తెలుస్తోంది. నవంబర్ 8 నుంచి సెషన్లు ప్రారంభం కానున్నాయని.. ఇందులోభాగంగా ప్రతిరోజు 40నిమిషాల పాటు మసూద్ చె÷-లలెళ్లు, కమాండర్ల కుటుంబసభ్యులు మహిళలకు పాఠాలు బోధిస్తారని నిఘా వర్గాలు పేర్కొన్నాయి. ఇందుకోసం మహిళా బ్రిగేడ్‌లోని సభ్యుల నుంచి కొంత మొత్తంలో విరాళాలు కూడా సేకరిస్తున్నట్లు సమాచారం. ఈ కొత్త మహిళా బ్రిగేడ్ భారత్‌లో తన నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసే అవకాశం ఉందని ఇటీవల నిఘా వర్గాలు హెచ్చరించాయి. సోషల్ మీడియా, ఆన్‌లైన్ నెట్‌వర్క్‌లతో జమ్మూకశ్మీర్, యూపీ వంటి ప్రాంతాల్లో మహిళలను ఈ బ్రిగేడ్‌లో చేరేలా ఆకర్షించే ప్రమాదం ఉందని నిఘా వర్గాలు హెచ్చరించడంతో భారత అధికారులు అప్రమత్తమైనట్లు సమాచారం.

23-10-25 Samayam_Layout 1 10/23/2025 2:41 AM Page 5



# ఎస్కార్ట్‌తో వచ్చి.. క్రికెట్ ఆడి..






## యూనిఫాంలో క్రికెట్ ఆడిన పోలీస్ ఆఫీసర్

## ఎమ్మెల్యే కొడుకు వీడియో వైరల్

**రామగుండం, అక్టోబర్ 22 (సమయం న్యూస్):** అధికారం ఉంటే ఏమైనా చేయొచ్చు.. ఏ ఆటఅయినా ఆడోచ్చు.. ఖాకీలను వారి ఇంటి వాళ్లు కూడా స్వేచ్ఛగా వాడుకోవచ్చు.. పెద్దపల్లి జిల్లాకు చెందిన ఓ ఎమ్మెల్యే కొడుకు ఏకంగా ఎస్కార్ట్‌తో వచ్చి, స్పోర్ట్స్ క్లబ్‌లో క్రికెట్ ఆడాడు. ఆయనతో పాటు వచ్చిన పోలీసులు కూడా యూనిఫాంలో ఉండి, బౌలింగ్ చేశారు.. క్రికెట్ ఆడారు. షాట్స్‌పై షాట్స్ కొట్టారు. ఆట పూర్తయిన తర్వాత సదరు ఎమ్మెల్యేను అదే ఎస్కార్ట్‌తో పోలీసులు తీసుకెళ్లారు. దీనికి సబంధించిన వీడియో సోషల్‌మీడియాలో వైరల్ కాగా, పోలీసులపై ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. 'ఎమ్మెల్యే కుమారుడు క్రికెట్ ఆడాలని ఆశ పడితే, పోలీసులు ఎస్కార్ట్ ఒక్కటే ఇస్తే సరి పోదు.. క్రికెట్ కూడా ఆడాల్సిందేనా'..! 'పోలీసులను ఇలా కూడా వాడుకోవచ్చా'.. 'అధికారం మనది అయితే ఎవరు అడిగేది'.. 'ప్రజాప్రతినిధులకు రూల్స్‌ఉండవు.. కేవలం ప్రజలకే రూల్స్'.. 'బయట జనాలతో ఆడుకునే పోలీసులతో ఎమ్మెల్యే కొడుకు ఆడుకుంటున్నాడు' అనే కామెంట్స్‌చేస్తున్నారు నెటిజన్లు.










# 'డేంజర్ బెల్స్'

## కాంగ్రెస్‌అధిష్టానంలో తీవ్ర ఆందోళన

## తెలంగాణ రాజకీయ సునామీ

**సమయం తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన కొద్ది కాలంలోనే ఢిల్లీ అధిష్టానం దృష్టి పెట్టేంత స్థాయిలో అంతర్గత సంక్షోభంలో కూరుకుపోయింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న పాలనపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అంతర్గత సమావేశంలో వ్యక్తం చేసినట్లుగా ప్రచారమవుతున్న విమర్శలు, రాష్ట్ర రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టిస్తున్నది. పాలమూరు జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేల ఫిర్యాదుల నేపథ్యంలో ఖర్గే చేసినట్లుగా చెబుతున్న వ్యాఖ్యలు, రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై అధిష్టానం విశ్వాసం సన్నగిల్లుతోందనేందుకు బలమైన సంకేతాలుగా మారాయి. రేవంత్ రెడ్డి ముందున్న ఈ పరిస్థితి అత్యంత క్లిష్టమైన అగ్నిపరీక్షగా పరిణమించింది.



### హామీల అమలులో డొల్లతనం

అధిష్టానాన్ని ప్రధానంగా కలవరపెడుతున్న అంశం ఎన్నికల హామీల అమలులో వేగం లేకపోవడం. ముఖ్యంగా, ₹2 లక్షల రైతు రుణమాఫీ విషయంలో జరిగిన తీవ్ర జాప్యం రైతులలో తీరని అసంతృప్తికి కారణమైంది. దీనికి తోడు, బీసీ సామాజిక వర్గం ఆకాంక్షిస్తున్న 42% రిజర్వేషన్లు, సంక్షేమ హామీలు నెరవేరకపోవడం వలన బీసీలు పార్టీకి దూరమయ్యారనే నివేదికలు ఢిల్లీకి చేరాయి. సాంప్రదాయకంగా పార్టీకి అండగా ఉండే ఈ వర్గాలు దూరమైతే, మళ్లీ అధికారంలోకి రావడం 'కల్ల' అనే నిరాశపూరిత విశ్లేషణ హైకమాండ్‌కు చేరినట్లు తెలుస్తోంది.

### 'వాటాల' పాలన!

పార్టీ ప్రతిష్టను తీవ్రంగా దెబ్బతీసిన మరో అంశం అవినీతి ఆరోపణలు, మంత్రుల మధ్య నిధుల పంపకాల (వాటాలు) విషయంలో తలెత్తుతున్న అంతర్గత కుమ్ములాటలు. మంత్రుల తీరు 'ప్రజల కోసం కాదు... డబ్బులు దోచుకోవడానికే' అన్నట్లుగా మారిందనే భావన పార్టీ విశ్వసనీయతను దెబ్బతీసింది. రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ఎంపిక చేయడం 'తప్పైంది' అని ఖర్గే వ్యాఖ్యానించినట్లుగా వచ్చిన కథనాలు, అధిష్టానం పాలనా వైఫల్యాన్ని, అవినీతి ఆరోపణలను ఎంత తీవ్రంగా పరిగణిస్తోందో తెలియజేస్తున్నాయి.

### 'ఫ్రీ బస్' కూడా తిరకాసే - వ్యూహాత్మక లోపం

మహిళలకు ఎంతో ఉపయోగకరంగా భావించిన మహాలక్ష్మి (ఫ్రీ బస్) పథకం కూడా పార్టీకి పూర్తిగా సానుకూల ఫలితాన్ని ఇవ్వలేదనే విశ్లేషణ అధిష్టానాన్ని ఆందోళనకు గురిచేసింది. ఈ పథకం ఆర్థిక నిర్వహణ లోపాలు, ఇతర వర్గాలపై దాని పరోక్ష ప్రభావం, రవాణా వ్యవస్థపై పెరిగిన ఒత్తిడి వంటి అంశాలు ప్రతికూల ఫీడ్‌బ్యాక్‌కు దారితీశాయి. సానుకూల పథకం కూడా వ్యతిరేకతకు దారి తీయడం, రాష్ట్ర నాయకత్వం యొక్క సుదూర పాలనా వ్యూహాలు లోపభూయిష్టంగా ఉన్నాయనే సందేహాలను అధిష్టానంలో పెంచింది.

### డామేజ్ కంట్రోల్ తప్పనిసరి

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధంగా సంక్షోభంలో చిక్కుకోవడం కేవలం రాష్ట్రానికే పరిమితం కాదు. ఇది జాతీయ స్థాయిలో పార్టీ విశ్వసనీయతను తీవ్రంగా దెబ్బతీస్తుంది. రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్షాలు ఈ వైఫల్యాలను ప్రధాన అస్త్రాలుగా వాడుకునే ప్రమాదం ఉంది. అందుకే, అధిష్టానం తక్షణమే నష్ట నివారణ (డామేజ్ కంట్రోల్) చర్యలు చేపట్టాలని చూస్తోంది. ఈ పరిస్థితులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కీలకమైన మార్పులు లేదా పార్టీలో పెద్ద ప్రక్షాళన జరగవచ్చనే సంకేతాలను ఖర్గే వ్యాఖ్యలు బలంగా ఇస్తున్నాయి.

### విశ్వాసం గెలిస్తేనే మనుగడ

ఏఐసీసీ అధ్యక్షుడు చేసిన ఈ విమర్శలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చివరి హెచ్చరిక వంటివి. తన నాయకత్వంపై, పాలనపై వస్తున్న ఆరోపణలను ఆయన తక్షణమే సరిదిద్దుకోవాలి. హామీల అమలును వేగవంతం చేస్తూ, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం మరియు పార్టీని బీసీ వర్గాలకు దగ్గర చేయడం ద్వారా మాత్రమే ఆయన కోల్పోయిన మద్దతును తిరిగి గెలుచుకోగలరు. లేదంటే, ఈ అంతర్గత 'విష జ్వాలలు' రేవంత్ నాయకత్వాన్ని, పార్టీ భవిష్యత్తును పాతాళగరిడిలా మింగేసే ప్రమాదం పొంచి ఉంది.

# గల్ఫ్ ప్రవాసుల కోసం ప్రవాసాంధ్ర భరోసా



మొదటి పేజీ తరువాయి

రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను చంద్రబాబు వారికి వివరించారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు యూఏఈలో తన తొలిరోజు పర్యటనను బుధవారం ప్రారంభించారు. దుబాయ్‌లోని భారత కాన్సుల్ జనరల్ సతీష్ కుమార్ శివన్, అబుదాబీలోని డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ అమర్నాథ్‌లతో సమావేశమయ్యారు. ప్రధాని మోదీ చొరవ వల్లే దేశంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని సీఎం అన్నారు. భారతదేశం బ్రాండ్‌ను.. ప్రధాని ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేస్తున్నారని ప్రశంసించారు. ప్రధాని మోదీ పర్యటించినన్ని దేశాలు మరే ఇతర ప్రధాని పర్యటించలేదని చెప్పారు. రెండు దేశాల మధ్య వాణిజ్యం - పెట్టుబడులు పెరగడానికి ప్రధాని కృషే కారణమని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న 1054 కిలోమీటర్ల సుదీర్ఘ తీరప్రాంతంలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపట్టినట్టు వెల్లడించారు. ఏపీలో లాజిస్టిక్స్ రంగాన్ని అభివృద్ధి చేసేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్టు తెలిపారు. యూఏఈలోని వివిధ దేశాలకు చెందిన సావరిన్ ఫండ్స్ నుంచి ఏపీలో పెట్టుబడులు పెట్టే అంశంపై ప్రత్యేకంగా చర్చించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అనుమతులు ఇస్తోందని సీఎం వెల్లడించారు. యూఏఈలో ఉన్న తెలుగు వారికి ఇండియన్ ఎంబసీ సహకారం అందించే అంశంపై భేటీలో చర్చ జరిగింది. ఆయా దేశాల్లో ఉన్న 4.08 లక్షల మంది తెలుగు ప్రజలకు అవసరమైన సహకారాన్ని అందించాలని ఎంబసీ ప్రతినిధులను చంద్రబాబు కోరారు. ఈ సమావేశంలో సీఎంతో పాటు మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, టీజీ భరత్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇదిలావుంటే యూఏఐ పర్యటనపై బయలుదేరిన ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం దుబాయ్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో సీఎంకు ఘనస్వాగతం లభించింది. స్థానిక భారతీయ కాన్సుల్ జనరల్ సతీష్ కుమార్ శివన్, తెలుగుదేశం పార్టీ గల్ఫ్ విభాగం అధ్యక్షుడు రావి రాధాకృష్ణ, దుబాయ్ నగర శాఖ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు విశ్వేశరరావు, ముక్కు తులసి కుమార్, తెలుగు సంఘం అధ్యక్షుడు మసీయోద్దీన్, ఇతర అధికారులు సీఎంకు స్వాగతం పలికారు. చంద్రబాబును ఆహ్వానించేందుకు ప్రవాసాంధ్ర మహిళలు కూడా పెద్ద సంఖ్యలో విమానాశ్రయానికి తరలివచ్చారు. యుఏఈలో సీఎం మూడు రోజులపాటు పర్యటించనున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం ప్రవాసీయులు భారీ సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో పాల్గొనడానికి అన్ని గల్ఫ్ దేశాలకు చెందిన ప్రవాసీ ప్రముఖులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు దుబాయ్‌కు బయలుదేరుతున్నారు. ప్రవాసీయుల సంక్షేమానికి ఉద్దేశించిన ప్రవాసాంధ్ర భరోసా అనే వినూత్న బీమా పథకాన్ని దుబాయ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు. ఈ పథకం వల్ల ఆపదలో ఉన్న ప్రవాసీయులకు, వారి కుటుంబాలకు పెద్ద ఊరట లభిస్తుందని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాధాకృష్ణ పేర్కొన్నారు. మరణించిన సందర్భాల్లో రూ.10 లక్షల వరకూ పరిహారాన్ని ఈ పథకం కింద అందించనున్నట్లు వివరించారు.

# అత్యాచారలకు పాల్పడితే శిక్షలు

మొదటి పేజీ తరువాయి

అతడిపై పోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని వెల్లడించారు. ఇటువంటి ఘటనలకు పాల్పడే వారిని ఉక్కుపాదంతో అణచివేస్తామని మంత్రి లోకేశ్ హెచ్చరించారు. బాధితురాలు ధైర్యంగా ఉండేలా కౌన్సిలింగ్ ఇచ్చి, అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థినిలకు పటిష్టమైన భద్రత కల్పించాల్సిందిగా అధికార యంత్రాంగానికి మంత్రి లోకేశ్ ఆదేశాలు జారీ చేశారు. కాగా.. తుని గురుకుల పాఠశాల విద్యార్థినిపై నారాయణ అనే వ్యక్తి అత్యాచారానికి యత్నించడం తీవ్ర కలకలం రేపింది. స్కూల్ నుంచి బాలికకు మాయమాటలు చెప్పి తీసుకెళ్లిన కామాంధుడు.. ఓ నిర్మానుష్య ప్రాంతంలో మైనర్‌పై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు గమనించి నిలదీయగా నిందితుడు పరారయ్యాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడు నారాయణను అదుపులోకి తీసుకున్నారు. తుని ఘటనపై పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు స్పందిస్తూ.. నారాయణరావుపై పోక్సో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కిడ్నాప్, అత్యాచారం కిందకు వచ్చే వివిధ కఠిన సెక్షన్లు నమోదు చేశామన్నారు. నిందితుడిని అరెస్ట్ చేశామని.. సాయంత్రానికి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించనున్నట్లు వెల్లడించారు. ఈ వ్యవహారంలో ఏ పార్టీలకు సంబంధం లేదని.. సోషల్ మీడియాలో పార్టీల మధ్య గొడవలు సృష్టించేందుకు వీడియోలు వైరల్ చేస్తే వారిపై కూడా చర్యలు తీసుకుంటామని డీఎస్పీ స్పష్టం చేశారు.

# తిరుమలలో కుండపోత

తిరుమల : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తిరుమలలో ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. దీంతో భక్తులు తడిసి ముద్దవుతున్నారు. మరోవైపు తిరుమలలో చలి తీవ్రత పెరిగింది. తిరుమల మాడవీధులన్నీ జలమయం అయ్యాయి. భక్తులు వర్షంలో తడుస్తూనే దర్శనాలకు పరుగెత్తారు. కుండపోత వర్షానికి చలి తోడు కావడంతో భక్తులు వణికి పోయారు. వర్షం ప్రభావం నేపథ్యంలో ఘాట్ రోడ్‌లో ప్రయాణించే వాహనాల డ్రైవర్లను తితిదే అప్రమత్తం చేసింది. వర్షం ప్రభావం నేపథ్యంలో భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఆదేశించారు. ఇకపోతే వర్షం కారణంగా తిరుగిరులు సరికొత్త శోభ సంతరించుకున్నాయి. శేషాచలం అటవీ ప్రాంతంలోని జలపాతాలు కనువిందు చేస్తున్నాయి. ఎగువన కురిసిన భారీ వర్షాలతో ఒకటో కనుమరహదారిలో ఉన్న మాల్వాడి గుండం జలపాతం ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. అలిపిరి శ్రీవారి పాదాల చెంత ఉన్న కపిలతీర్థం జలపాతం భక్తులకు కనువిందు చేస్తోంది. ఏడుకొండల్లో పరచుకొన్న పచ్చదనం.. ఎత్తైన ప్రాంతం నుంచి దూకుతున్న జలపాతాలు భక్తులకు సరికొత్త అనుభూతిని కలిగిస్తున్నాయి. కపిలతీర్థం వద్ద జలపాతం ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో పుష్కరణిలో భక్తులను స్నానానికి అనుమతించడం లేదు. అయితే జలపాతాలను వీక్షించేందుకు భక్తులు ఉత్సాహం చూపారు.

## ప్రభుత్వ భూములను అమ్మితే ఊరుకోం..

- 'కూడా' వేలాన్ని అడ్డుకుంటాం
- బిజెపి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు శ్రీమతి రావు పద్మ రెడ్డి హెచ్చరిక



**వరంగల్ అక్టోబర్ 22. (సమయం న్యూస్) :** ప్రభుత్వ ఆదాయం కోసం విలువైన ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టడాన్ని భారతీయ జనతా పార్టీ (బిజెపి) తీవ్రంగా వ్యతిరేకిస్తోందని హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు శ్రీమతి రావు పద్మ రెడ్డి గారు హెచ్చరించారు. కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో హనుమకొండలోని బాలసముద్రంలో గల 2.27 ఎకరాల (12,957 చదరపు గజాల) ప్రభుత్వ భూమిని బహిరంగ వేలంపాట ద్వారా విక్రయించాలని చూడటం దారుణమని ఆమె మండిపడ్డారు. ఈ సందర్భంగా శ్రీమతి రావు పద్మ గారు మాట్లాడుతూ, "ప్రభుత్వ ఖజానాను నింపుకోవడం కోసం ఉన్న భూములను అమ్ముకోవడం పూర్తిగా తగదు. ఇది ప్రజా ఆస్తిని దోచుకోవడమే. ప్రభుత్వం ఆదాయాన్ని పెంచుకోవడానికి వేరే వనరులను అన్వేషించాలి కానీ, భవిష్యత్ తరాల కోసం కాపాడాల్సిన భూములను అమ్మివేయడం బాధ్యతారాహిత్యం," అని అన్నారు. "ప్రభుత్వ భూములను విక్రయించడాన్ని బిజెపి పూర్తిగా వ్యతిరేకిస్తుంది. 'కూడా' ఆధ్వర్యంలో నిర్వహించే ఈ బహిరంగ వేలంపాటను ఎట్టి పరిస్థితుల్లోనూ జరగనివ్వం. బిజెపి శ్రేణులతో కలిసి ఈ వేలాన్ని అడ్డుకుని తీరుతాం," అని శ్రీమతి రావు పద్మ రెడ్డి గారు తీవ్రంగా హెచ్చరించారు. ప్రజల ఆస్తిని కాపాడాల్సిన ప్రభుత్వమే ఇలా అమ్మకానికి పెట్టడం సిగ్గుచేటని, తక్షణమే ఈ వేలం నిర్ణయాన్ని 'కూడా' అధికారులు, ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

## పర్వతగిరి డీసీసీబీ బ్యాంక్ మరియు సొసైటీ కార్యాలయం ను సందర్శించిన జిల్లా డీసీసీబీ బ్యాంక్ సీఈఓ



**వరంగల్ అక్టోబర్ 22. (సమయం న్యూస్) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని పర్వతగిరి డీసీసీబీ బ్యాంక్ మరియు ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయం ను సందర్శించిన వరంగల్ జిల్లా సహకార బ్యాంక్ సీఈఓ వజీర్ సుల్తాన్ గారు వీరిని మర్యాద పూర్వకంగా శాలువాతో సత్కారించిన సొసైటీ చైర్మెన్ యం. మనోజ్ గౌడ్ గారు ఈ కార్యక్రమం లో డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ . రాజు గారు ఫీల్డ్ ఆఫీసర్ ర్. నరేష్ రెడ్డి గారు సొసైటీ సీఈఓ సురేష్ గారు సంపత్ గారు సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రైతులకు సబ్సిడీలో శనగ విత్తనాల పంపిణీ- పీ. శ్రీపతి రెడ్డి ఏ ఈ ఓ



**కొడంగల్ మండలం, అక్టోబర్,22(సమయం న్యూస్):** జాతీయ ఆహార భద్రతా మిషన్ - పప్పు దినుసులు (ఎన్ ఎఫ్ ఎస్ ఎం -పల్ సెస్) పథకం కింద రుద్రారం క్లస్టర్, కొడంగల్ మండలానికి మొత్తం 5.5 క్వింటాళ్ల బెంగాల్ శనగ విత్తనాలు కేటాయించబడ్డాయి. ఒక్కో బస్తా బరువు 25 కిలోలుగా ఉండి, దాని మొత్తం ధర రూ. 2500. ఇందులో 50% సబ్సిడీ కింద రైతు వాటా రూ. 1250 మాత్రమే చెల్లించవలసి ఉంటుంది. మొత్తం 22 సంచులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఇవి కొడంగల్ ఏడీఏ కార్యాలయంలో రుద్రారం క్లస్టర్ రైతులకు పంపిణీ చేయబడును. రైతులు విత్తనాలు పొందుటకు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులు, మరియు ప్రతి సంచికి రూ.1250 చెల్లింపుతో హాజరుకావలసిందిగా విజ్ఞప్తి. పీ. శ్రీపతి రెడ్డివ్యవసాయ విస్తరణ అధికారి రుద్రారం క్లస్టర్, కొడంగల్ మండలం

## అంతిమయాత్రలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ అర్బన్ జిల్లా అధ్యక్షులు


- కేఆర్ దిలీప్ రాజ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ .



**వరంగల్ అక్టోబర్ 22. (సమయం న్యూస్) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఇన్చార్జ్, బూత్ కన్వీనర్ మరియు క్రియాశీల నాయకులు పోకల శంకర్ గారి తల్లి పోకల లక్ష్మి గారు మరణించిన విషయం తెలుసు కున్న అర్బన్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కె ఆర్ దిలీప్ రాజ్ గారు పోకల లక్ష్మీ పార్ధివదేహానికి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచి మనోధైర్యాన్ని కల్పించారు. శంకర్ కుటుంబానికి ఎల్లవేళలా అంధుబాటులో వుండు అధుకుంటమని బరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు కుసం రామచందర్, ప్యాక్స్ డైరెక్టర్ జూలపల్లి గంగాధర్ రావు, పిన్నింటి సునీల్ రావు, కాంటెం సుధాకర్, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ నరుకుడు రవీందర్, బీసీ సెల్ కన్వీనర్ బందెల వెంకన్న, ఎస్టీ సెల్ కన్వీనర్ భాస్కర్ నాయక్, గ్రామ పార్టీ మండల మహిళా నాయకురాలు సావిత్రి, మైనారిటి నాయకురాలు షేక్ సుల్తానా కొమ్ము రమేష్, మండల ఎస్ సి సెల్ నాయకులు బోట్ల వెంకన్న,కనుకరాజు, ఎస్ టి సెల్ శ్రీనివాస నాయక్,పంతు నాయక్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్తీక మాసోత్సవాలను ఘనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

- దంపతులు రుద్రేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసినారు.



**. వరంగల్ అక్టోబర్ 22. (సమయం న్యూస్) :** వేయి స్తంభాల దేవాలయం,హనుమకొండ. పరమశివుడి ఎంతో ప్రీతి పాత్రమైన కార్తీక మాసోత్సవ వేడుకలు బుధవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు వేయి స్తంభాల దేవాలయంలో జ్యోతి వెలిగించి ఉత్సవాలను అధికారికంగా ప్రారంభించారు. అంతకముందు ఎమ్మెల్యే నాయిని దంపతులు రుద్రేశ్వర స్వామి వారికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలను అందించి, ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్తీక మాసం అనేది శైవ భక్తులకే కాదు, ప్రతి హిందువుకూ ఒక పవిత్రమైన కాలం. పరమశివుని ఆరాధనకు ఈ మాసం ఎంతో అనుకూలంగా ఉంటుంది. ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో కార్తీక దీపాలు వెలిగిస్తూ, శివాలయాలకు వచ్చి పూజలు చేయాలని కోరుతున్నాను. మన సంస్కృతిని, సంప్రదాయాలను మరింత బలంగా నిలబెట్టే కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి. ఈ కార్తీక మాసం అందరికీ శాంతి, సౌభాగ్యం, ఆరోగ్యాన్ని తీసుకురావాలి అని ఆకాంక్షించారు. కార్తీక మాస పూజ కార్యక్రమాలకు భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ సంపత్,ఆలయ కార్యనిర్వాహక అధికారి అనిల్, ఆలయ ప్రధాన అర్చకుడు గంగు ఉపేంద్ర శర్మ,నాయకులు కుమార్ యాదవ్,నాగరాజు తదితరులు ఉన్నారు.

# దేశంలో పెరుగుతున్న మధుమేహ ఊబకాయ థైరాయిడ్ హృద్రోగ రోగులు

- మారిన జీవనశైలి ఆహారం నిద్రలేమి .. ప్రధాన కారణాలు
- ఎండోక్రైనాలజీ ద్వారా ముందస్తు నిరోధకచర్యలు
- డాక్టర్ ప్రదీప్ కుమార్ వెలుగు
- ( సమయం ఇంటర్వ్యూలో .. )



**ఖమ్మం, అక్టోబర్ 22 : ( సమయం న్యూస్ )** ప్రస్తుతం మన దేశంలో రోజురోజుకు మధుమేహ (షుగర్ ) , ఊబకాయ ( ఒబే సిటి ) , హృద్రోగ (హార్ట్ డిసీస్) , థైరాయిడ్‌రోగులు పెరుగుతున్నారని , మన మారిన జీవనశైలి , ఆహారపు అలవాట్లు , నిద్రలేమి .... వీటికి కారణాలనిఎంబిబిఎస్ , యం డి , ( జనరల్ మెడిసిన్ ) , డి ఎం ( ఎండోక్రైనాలజీ ) డాక్టర్ ప్రదీప్ కుమార్ వెలుగు , సమయం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి యం డి. షఫీ యు జమ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో షుగర్ ఒబేసిటీ హార్ట్ డిసీస్ తో పాటు ఇతర విషయాల గురించి విపులంగా వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో గల సూర్యాపేట సమీపంలోని జాజిరెడ్డి గూడెం లోతన ప్రాథమిక విద్యాభ్యాసాన్ని ప్రారంభించారు. 5 నుండి 10 వరకు సర్వేలోనిహోరుకుల పాఠశాలలో విద్యను అభ్యసించారు. విజయవాడ ప్రభుత్వ మెడికల్ కాలేజ్ సిద్ధార్థ లో ఎంబిబిఎస్ , సంగారెడ్డి లోని ఎంఎన్ఆర్ లో యం డి ( జనరల్ మెడిసిన్ )వైజాగ్ లోని ప్రభుత్వ కింగ్ జార్జ్ ఆసుపత్రిలో డి ఎం (ఎండోక్రైనాలజీ) కోర్సులనుపూర్తి చేసుకున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ఎండోక్రైనాలజీ డాక్టర్లు ఇద్దరూ మాత్రమే ఉండగా అందులో ఒకరు ప్రదీప్ కుమార్ వెలుగు. ప్రస్తుతం పైన పేర్కొన్న రుగ్మతలన్నీ చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు వ్యాపిస్తున్నాయని హార్మోన్ల సమతుల్యత దెబ్బ తినటం , జన్యుపరమైన ఇబ్బందులు కూడా కారణాలు గా ఉంటాయన్నారు. 20 24 వ సంవత్సరం నాటి గణాంకాల ప్రకారం ప్రతి వందమందిలో 11 మందికి గుండె జబ్బుహూ ప్రతి వందమందిలో 13 మందికి షుగర్ , ప్రతి పదిమందిలో ఒకరికి థైరాయిడ్ సమస్యలు ఉన్నట్లు తెలిపారు. 2021 గణాంకాలను అనుసరించి దేశంలో 4.2 కోట్ల మంది థైరాయిడ్వ్యాధిగ్రస్తులు ఉన్నారు. ఇదే సమయంలోఊబకాయం సమస్య కూడా మన దేశంలో తీవ్రతరంగా ఉందని , ప్రతి పది మందిలో ముగ్గురికి ఇది వస్తోందని వివరించారు. మహానగరాలలో ఇది ఎక్కువగా ఉందని సుమారు 28 కోట్ల మంది అధిక బరువు , ఊబకాయం తో బాధ పడుతున్నారు. చిన్న పిల్లలు కూడా ఇదే జబ్బుతో బాధలు పడే దేశాల జాబితాలో మన దేశం సైతం చోటు సంపాదించుకుంది , 1.4 కోట్ల సంఖ్యలో మనదేశ పిల్లలు ఈ సమస్యతో బాధ పడుతున్నారని వివరించారు. ఇలాంటి పిల్లల సం ఖ్యాపరంగా అధిక సంఖ్యలో బాధపడుతున్న దేశాల జాబితాలో కూడా మన దేశం ఒక స్థానాన్ని సంపాదించు కుందన్నారు. పూర్వం ఈ సమస్యలు లేవని.. అనాటి దిన చర్యలు,ఆహారం అలవాట్లు , క్రమ పద్ధతిలో నిద్ర, సరైన క్రమబద్ధ ఒకే రక జీవనశైలి వల్ల ఇలాంటి సమస్యలు ఉత్పన్నం కాలేదు అన్నారు. శరీరం లో మార్పులూ ,ఇబ్బందులూ , మనం ప్రస్తావించుకున్న రోగాల లక్షణాలు కనిపిస్తే ఎండ్రోక్రానాలజీద్వారా ముందస్తు గా వీటిని నివారించవచ్చని అంటూ డాక్టర్ ప్రదీప్ కుమార్ వెలుగు ఇంటర్వ్యూ ముగించారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

- మహిళల భద్రత కు అండగా "షీ" టీమ్
- పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు




**దోమ మండలం, అక్టోబర్,22(సమయం న్యూస్) :** మహిళల భద్రత కోసమే "షీ" టీమ్ నిరంతరం పనిచేస్తుందని పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ నర్సిములు తెలిపారు. బుధవారం దోమ పోలీస్ స్టేషన్ పరిధి ఐనాపూర్ గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశా లలో జిల్లా ఎస్పీ కె. నారాయణరెడ్డి, పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ నర్సింహులు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ మాట్లాడుతూ మహిళలు బాలికలకు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ శాఖ ద్వారా ఏర్పరిచిన టోల్ ఫ్రీ నెంబర్లు 100, 181 ను సంప్రదించాలని అన్నారు. అదేవిదంగా మొబైల్ వాడకం దారులు అనుకొని పరిస్థితులలో సైబర్ క్రైమ్ లో మోసపోయినట్లు గుర్తించిన వెంబడి టోల్ ఫ్రీ నెంబర్ 1930కు తగిన సమాచారాన్ని ఇవ్వాలన్నారు. అంతే కాకుండా మహిళలు బాలికలు టి-సేఫ్ యాప్ ను ప్లే స్టోర్ ద్వారా యాక్టివేట్ చేసుకోవాలన్నారు. ముఖ్యంగా యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్ యాక్ట్, రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ సేఫ్టీ, తదితర అంశాలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు బాబు చందు, ఉపాధ్యాయులతో పాటు "షీ" టీమ్ సభ్యులు సావిత్రి, శోభ పాల్గొన్నారు.

23-10-25 Samayam_Layout 1 10/23/2025 2:41 AM Page 7



# ప్రభుత్వ నిషేదిత గంజాయి వంటి మత్తు పదార్ధాలను రవాణా చేసే వ్యక్తుల సమాచారం అందించండి

- జిల్లా పోలీసులు చేపట్టిన చైతన్యం
- డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమాలలో
- ప్రజలు కూడా భాగస్వాములు కావాలి
- మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి



**మణుగూరు అక్టోబర్ 22( సమయం న్యూస్).:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారి పిలుపు మేరకు నవంబర్ 15వ తేదీ వరకు జిల్లా పోలీసులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చైతన్యం-డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమాలలో భాగంగా ఈ రోజు మణుగూరు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో సురక్షా బస్టాండ్లో మరియు ఆర్టీసీ బస్సులు,పరిసర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించడం జరిగింది.అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ స్కానర్ ద్వారా తనిఖీ చేశారు.ప్రభుత్వ నిషేదిత గంజాయి వంటి మత్తు పదార్ధాల బారిన పడకుండా అక్రమ రవాణాను అడ్డుకోవడంలో భాగంగానే ఈ తనిఖీలు నిర్వహించడం జరిగిందని మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు పోలీసులు చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని కోరారు.గంజాయి అక్రమ రవాణా చేసే వారి సమాచారం అందించి భాద్యత గల పౌరులుగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని అన్నారు.మత్తుకు బానిసలై యువత తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని తెలిపారు.ఎవరైనా నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ గానీ,విక్రయిస్తూ గానీ పట్టుబడితే అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని,అవసరమైతే ఉన్నతాధికారుల అదేశాలతో పీడి యాక్టులను కూడా నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ తనిఖీలలో ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు,ఎస్సై నగేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా రక్తదాన శిబిరం

- పాల్గొన్న ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి






**పరిగి మున్సిపాలిటీ(మం) అక్టోబర్ 22(సమయం న్యూస్)**

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పరిగి పట్టణంలోని ఎస్ గార్డెన్ లో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జరుగుతున్న వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఆద్వర్యంలో, డిఎస్పి శ్రీనివాస్, సిఐ శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిని ఈ రక్తదాన శిబిరంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ రక్తదాన శిబిరంలో డివిజన్లోని పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది, పట్టణ యువకులు, వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు భారీగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ ఫ్లాగ్ డే అనేది మనందరికీ గర్వకారణమైన దినమని అన్నారు. సమాజానికి రక్షణగా నిలిచి, విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన వీర పోలీసుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు చేస్తున్న నిస్వార్థ సేవ వెలకట్టలేనిదని, ఈ పవిత్ర దినాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం పోలీసుల సామాజిక బాధ్యతకు నిదర్శనం అని అన్నారు. రక్తదానం చేయడంలో పోలీసులు ముందుండడం ఎందరికో ఆదర్శమని, ఈ రక్తదానం ద్వారా అనేక మంది నిరుపేదలకు, అత్యవసర వైద్యం అవసరమైన వారికి కొత్త జీవితం లభిస్తుంది. పోలీసు శాఖ ప్రజలకు మరింత చేరువ కావడానికి, వారిపై ప్రజలకు మరింత విశ్వాసం పెరగడానికి ఇలాంటి సేవా కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. పరిగి నియోజకవర్గ ప్రజల తరఫున పోలీస్ అమరవీరులకు నివాళులర్పిస్తూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పోలీస్ అధికారులను, స్వచ్ఛందంగా రక్తదానం చేసిన ప్రతి ఒక్కరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎస్సై1 మెహన కృష్ణా ఎస్సై 2 నాగేందర్ తోపాటు పట్టణ యువకులు, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

- సీఐ శివ శంకర్
- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు
- పోలీస్ స్టేషన్లో పోలీసుల పనితీరు పై విద్యార్థులకు అవగాహన.
- ప్రజలకు పోలీసుల సేవలు ఫ్రెండ్లీ పోలీసింగ్ ప్రాముఖ్యత.
- పోలీస్ చట్టాల పైన అవగాహన.



**నారాయణపేట, అక్టోబర్,22(సమయం న్యూస్):** పోలీస్ అమరవీరుల సంస్మరణలో(పోలీస్ ఫ్లాగ్ డే) భాగంగా బుధవారం నారాయణపేట (జిల్లా) పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో విద్యార్థిని విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐ శివ శంకర్ మాట్లాడుతూ...అమరవీరుల త్యాగాలు స్మరించుకుంటు పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలపై, పోలీస్ శాఖ పని తీరు, వైర్లెస్ సెట్ ద్వారా మాట్లాడే విధానం, పోలీసు లాకప్, ఎఫ్ ఐ ఆర్ రిజిస్ట్రేషన్ విధానం, సీసీ కెమెరాల పనితీరు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేసే విధానం, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే నష్టాలు, డయల్ 100 సేవలు, రిసెప్షనిస్ట్ పనితీరు, 24 గంటలకు ప్రజలకు అం దుబాటులో ఉండే డిపార్ట్మెంట్ పోలీస్ డిపార్ట్మెంట్ అని, పాత నేరస్తులను గుర్తుపట్టడానికి ఫింగర్ ప్రింట్ ద్వారా గుర్తించడం లాంటి వివిధ అంశాలపై విధ్యార్థిని, పోలీసు ఆయుధాల పనితీరు, సంఘవిద్రోహ శక్తుల చేతిలో చని పోయిన పోలీస్ అమరవీరుల గురించి, భరోసా సెంటర్, “షి” టీమ్ పోలీసులు, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం విద్యా ర్థులకు అవగాహన కల్పించాలనే ఉదేశ్యంతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులు విద్యతో సమాజంలో జరుగుతున్న పరిణామాల పై అవగహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ అంటే ఏమిటి, అది ప్రజలకు శాంతి భద్రతల విషయంలో ఏ విధంగా ఉపయోగప డుతుంది, దాని పని విధానం ఏవిధంగా ఉంటుందో తెలుసుకో వా ల్సిన అవసరం ఉందని అందు కోసం పోలీస్ స్టేషన్లో విద్యార్థులకు అవగహన కల్పించడం జరిగింది అని తెలి పారు.పైవిషయాలకు సంబంధించి అర్మోరర్లు, ఫింగర్ ప్రింట్స్, కమ్యూనికేషన్ సిబ్బంది, డయల్ 100 పోలీ సులు, పోలీస్ స్టేషన్ సెక్షన్ ఇంచార్జ్ తదితరులు విద్యా ర్థులకు పోలీస్ శాఖ పనితీరును వివ రించడం జరిగింది. టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు, ఆర్ ఎస్సై మద్దయ్య,ఎస్సై 2 గాయత్రి, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# “తెలంగాణ రైజింగ్ - 2047 “ సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పిలుపు.
- ఈనెల 25 తో ముగియనున్న సర్వే



**వికారాబాద్, అక్టోబర్ 22(సమయం న్యూస్):** తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన “తెలంగాణ రైజింగ్ - 2047 “ సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు.భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం “తెలంగాణ రైజింగ్ - 2047 “ సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుంది.ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in /telanganarisingఅనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు,సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**రాయపోల్,అక్టోబర్22:** దుబ్బాక నియోజకవర్గ శాసనసభ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు బుదవారం దౌల్తాబాద్ మండలం తిర్మలాపూర్ గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీ ఎంపిటిసి ల ఫోరం అధ్యక్షుడు బండారు దేవేందర్,మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు సరుగారి యాదవ్ రెడ్డి ల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో శస్త్రచికిత్సలు చేయించుకున్న గ్రామస్తుల వైద్య ఖర్చులను తెలంగాణ ప్రభుత్వం సీఎం సహాయ నిధి ద్వారా మంజూరు చేసిందని తెలిపారు.కరికే రాణి ₹17,000,నక్క శాంతమ్మ ₹7,500,కరికే రాజమణి ₹12,500,గొల్ల సత్తవ్వ ₹29,000,బండారు బాలవ్వకు ₹22,000 ల వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, వికలాంగుల సంఘం అధ్యక్షుడు నర్సింలు, శ్రీకాంత్, చంద్రయ్యా, వెంకట్ రెడ్డి, లక్ష్మీనర్సింహస్వామి, నాగరాజు, రమేష్, స్వామి,యాదవరెడ్డి, మహిపాల్ రెడ్డి, కనరాజు, పోచయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ ఎంపీని కలిసిన నాయకులు.



**రాయపోల్,అక్టోబర్ 22:** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని మెదక్ పార్లమెంటు సభ్యులు మదవనేని రఘునందన్ రావును బుదవారం ఆయన నివాసం లో రాయపోల్ బిజెపి మండల అధ్యక్షులు మంకిడి స్వామి,ప్రధానకార్యదర్శి నిలస్వామి,నాయకులు కృష్ణ లు మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

# ఉద్యోగికి బదిలీలు పదోన్నతులు సహజం.



**తొగుట అక్టోబర్ 22( సమయం న్యూస్) :** మండలం లోని గుడికందుల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి. అంజిరెడ్డి అన్నారు. గుడికందుల ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం బోధించిన గుండ్ల వేణుమాధవ్ గజిటెడ్ ప్రధానోపాధ్యాయునిగా పదోన్నతిపై కామారెడ్డి జిల్లా రామారెడ్డి ఉన్నత పాఠశాలకు వెళ్లారు. ఈ సందర్భంగా బుధవారం రోజున గుడికందులలోని ఉన్నత పాఠశాలలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు, వీరు గత ఏడు సంవత్సరాలుగా అందించిన సేవలను విద్యార్థులు, ఉపాధ్యాయులు కొనియాడారు. అలాగే ఈ పాఠశాలకు బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు పర్వేజ్, రహీం లకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుడు సోమ గారి నాగిరెడ్డి, ఉపాధ్యాయులు కనక రాములు, బిక్షపతి, హనుమారెడ్డి, రవీందర్ రెడ్డి ,శివయ్య, భాస్కర్ రెడ్డి ,లావణ్య ,సత్యం, సి ఆర్ పి వెంకటస్వామి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .



వరంగల్ ఎనుమాముల మార్కెట్ లో పత్తి కొనుగోలు పక్రియను పరిశీలించినా ఉద్యాన వన శాఖ డైరెక్టర్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రొక్యూర్మెంట్ ప్రత్యేక అధికారి యాస్మిన్ బాషా.

# ముత్తగూడెం చెక్ పోస్ట్ ఎత్తివేత

**ఖమ్మం, అక్టోబర్ 22: ( సమయం న్యూస్ )** జిల్లాలోని పెనుబల్లి మండలం ముత్తగూడెం చెక్ పోస్టును ఎత్తివేసినట్లు జిల్లా రవాణా అధికారి వెంకట రమణ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. రవాణా శాఖచే నిర్వహించబడుచున్న అట్టి చెక్ పోస్టును నేడు ఎత్తివేసినట్లు జిల్లా రవాణా అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

సమయం



## జిల్లా లో ప్రజలకు కంటి వ్యాధి మరియు కంటి పొరలకు సంబంధించి కంటి స్క్రీనింగ్

- చేయడానికి శంకర్ నేత్రాలయము హైదరాబాద్ వారు
- ముందుకొచ్చారని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.





**వికారాబాద్, అక్టోబర్,22(సమయం న్యూస్) :** బుధవారము వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి జూమ్ సమావేశము నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో అన్ని మండలాలో ఏం పి డి ఓ లు ,మెడికల్ అధికారులు కలిసి మెడికల్ క్యాంపు నిర్వహణకు చర్యలు చేపట్టాలని సూచించారు. క్యాంపు నిర్వహణకు లొకేషన్ గుర్తించడం, కంటి చూపు తక్కువ ఉన్న వారిని , మరియు కంటి వ్యాధి తో బాధ పడుతున్న వారిని క్యాంపు కు తీసుకురావడం , క్యాంపు నందు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడము పై పలు సూచనలు చేశారు. పి ఎచ్ సి లలో మరమ్మత్తు పనులు పూర్తి అయ్యాయా, పెండింగ్ ఏమైనా ఉన్నాయని పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే లబ్దిదారులకు ఉపాది హామీ పథకం క్రింద 90 రోజులు పని దినాలు కల్పించాలని, ఎస్ బి ఎం క్రింద ఒక మరుగు దొడ్డి మంజూరు చేయాలనీ అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా బ్యాంకుల ద్వార ఒక లక్ష రూపాయలు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు అప్పుగా ఇంప్పించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ లు సుదీర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ , డి ఏం అండ్ ఎచ్ ఓ పవిత్ర, ఏం పి డి ఓ లు, ఏ పి ఓ లు, ఎ పి ఎం లు , మెడికల్ ఆఫీసర్స్ సంబంధిత అధికారులు తదిరులు ఉన్నారు.

## జిల్లాలో ఇంకా వర్షాలు కురిసే అవకాశాలు ఉన్న నేపథ్యంలో నవంబర్ 15వ తేదీ వరకు ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.
- బుధవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో
- జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.




**వనపర్తి జిల్లా అక్టోబర్ 22 (సమయం):** కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అభా కార్డుల జనరేషన్ ప్రక్రియను ఇంకా వేగవంతం చేసి పురోగతి సాధించాలన్నారు. జిల్లాలో ఇంకా వర్షాలు కురిసే అవకాశాలు ఉన్న నేపథ్యంలో నవంబర్ 15వ తేదీ వరకు ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా డెంగ్యూ పరీక్షలను కూడా కొనసాగించాలని సూచించారు. ఏఎన్ఎంలతో ఎన్సిడి స్క్రీనింగ్ కార్యక్రమాన్ని చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని కూడా జిల్లాలో ప్రారంభించేందుకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎం సీ హెచ్ లో ప్రెజర్ ఆక్సిజన్, ఇంక్యుబేటర్ ప్రారంభి ంచేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆఫీసర్లు సాయినాథ్ రెడ్డి, రామచంద్రావు, మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా లో భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను అన్ని మాడుల్స్ లో పరిశీలించి పూర్తి చేయాలి

- ప్రిన్సిపాల్ సెక్రటరీ లోకేష్ కుమార్ అదనపు కల్లెక్టర్లకు ఆదేశించారు.





**వికారాబాద్, అక్టోబర్,22(సమయం న్యూస్) :** బుధవారము హైదరాబాద్ నుండి జిల్లా అదనపు కల్లెక్టర్లకు వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్సు లో అయన మాట్లాడుతూ జిల్లా లో రెవెన్యూ సదస్సుల ద్వార వచ్చిన భూ భారతి ద్వార వచ్చిన దరకాస్తులను పూర్తి స్తాయి లో పరిశీలించి ఆన్ లైన్ లో డేటా ఎంట్రి చేయాలనీ, గ్రామాలవారిగా రైతుల నుండి తీసుకున్న ప్రతి దరకాస్తులకు సంబంధించి సాధా బైనామా, ఆర్ఓఆర్ సమస్యలు, పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. భూ భారతి రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన పెండింగ్ దరఖాస్తులను పరిష్కారం కు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రెవెన్యూ సదస్సులు, భూభారతిలో వచ్చిన అప్లికేషన్లను త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు..ఈ వీడియో కాన్ఫరెన్సు లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ,ఆర్ డి ఓ వాసు చంద్ర, సెక్షన్ సుపరింతెన్డేంట్లు దీపక్, మున్నిర్ , ఇ డి ఏం మహమ్ముద్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ ల స్క్రూటీనీ పరిశీలించిన సాధారణ పరిశీలకులు

**హైదరాబాద్, అక్టోబర్ 22,( సమయం న్యూస్):**జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక నామినేషన్ ల స్క్రూటీనీ ప్రక్రియను బుధవారం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సాధారణ పరిశీలకులు రంజిత్ కుమార్ సింగ్ పరిశీలించారు.కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పకడ్బందీగా నామినేషన్ ల స్క్రూటీనీ చేపట్టాలనీ రిటర్నింగ్ అధికారి పి సాయిరాం, సహాయ రిటర్నింగ్ అధికారులకు సూచించారు.కాగా ఉప ఎన్నికకు మొత్తం 211 మంది అభ్యర్థులు 321 నామినేషన్లు దాఖలు చేశారు. భారీ స్థాయిలో నామినేషన్ లు దాఖలు కావడంతో నామినేషన్ల స్క్రూటీనీ అధిక సమయం పడుతుంది. అభ్యర్థులు తమ నామినేషన్ ల ఉపసంహారణకు ఈ నెల 24 తేదీ వరకు ఈసీఐ అవకాశం ఇచ్చింది.

క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను,%ణ=జ% నీ తనిఖీ చేసిన పోలీస్ పరిశీలకులు

బుధవారంపోలీస్ పరిశీలకులు ఓం ప్రకాశ్ త్రిపాఠిక్రిటికల్ పోలింగ్ లొకేషన్ లలో ఉన్న పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. అనంతరం ఆయనకోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో DRC ( distribution, reception,counting centers ) సెంటర్, స్ట్రాంగ్ రూమ్ ను, చెక్ పోస్టులను తనిఖీ చేశారు. భద్రత చర్యలను పరిశీలించారు.

-

# పాఠశాలల్లో ఉన్న పెండింగ్ అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ

**ఖమ్మం, అక్టోబర్ 22: ( సమయం న్యూస్ ) :** పాఠశాలల్లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనుల పురోగతిపై బుధవారం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 44 ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు పెండింగ్ ఉన్నాయని తెలిపారు. పెండింగ్ పనులు పూర్తి చేసి ఎంబీ రికార్డులు వివరాలు నమోదు చేస్తే వెంటనే బిల్లులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. 44 పాఠశాలల్లో పనుల పురోగతి వివరాలను పాఠశాలల వారిగా రివ్యూ చేసి అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. అక్టోబర్ నెలాఖరు వరకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను తప్పనిసరిగా పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలలో పాఠశాలకు నీరు సరఫరా లేని పక్షంలో సమీపంలో మిషన్ భగీరథ పైప్ లైన్ నుంచి కనెక్షన్ అందించాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల సకాలంలో పూర్తి కాని పక్షంలో సంబంధిత పాఠశాల సిబ్బంది, ఇంజనీరింగ్ అధికారుల వేతనంలో కోత విధించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో విద్యా శాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి. హెచ్. రామకృష్ణ, ఎంపీడీఓలు, ఎం.ఈ.ఓ. లు, సంబంధిత పాఠశాలల హెడ్ మాస్టర్ లు, ఏఈలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్లలో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహణ.

- ప్రజలకు పోలీసుల సేవలు , పెండ్లి పోలీసింగ్ ప్రాముఖ్యత.
- పోలీస్ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన పోలీసులు.
- విద్యార్థులు ఆపదలో ధైర్యంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచన.




**మద్దూరు మున్సిపాలిటీ(మం)అక్టోబర్,22(సమయం న్యూస్)** పోలీస్ అమరవీరుల సంస్మరణ (పోలీస్ ఫ్లగ్ డే) వారోత్సవాల్లో భాగంగా బుధవారం నారాయణపేట జిల్లా మద్దూరు పోలీస్ స్టేషన్ లో ఎస్సై,పోలీసు సిబంది విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. చాణక్య పాఠశాల విద్యార్థులను పోలీస్ స్టేష న్లకు పిలిపించి పోలీస్ స్టేషన్ పనితీరు గురించి విద్యా ర్థులకు అవగాహన కల్పించారు. విద్యా ర్థులకు పోలీస్ శాఖ దిన చర్య, విధులు, పనితీరు, పోలీస్ స్టేషన్లో జరిగే వివిధ కార్యకలాపాలు విద్యార్థులకు వివరిం చారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లా డుతూ... అక్టోబర్ 21 నుండి 31 తేదీ వరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాలు నిర్వహించి వివిధ కార్యక్రమా లు చేయడం జరుగుతు ందని, పోలీసులు విధినిర్వహణలో సంఘవిద్రోహ సశక్తులచే పోరాడి వీర మరణం పొందిన పోలీస్ అమ-రవీరులను గుర్తు చేసుకుంటూ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అం దులో భాగంగా ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో పోలీ సులు ఎలాంటి వేగవంతమైన చర్యలు తీసుకుంటారో తది తర విషయాల గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరిం చారు.ఎస్సై విజయ్ కు మార్,ఏఎస్సై మన్నన్, పోలీసు సిబ్బంది, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## శరవేగంగా బంధం కొమ్ము రహదారి విస్తరణ పనులు

- త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు..
- రహదారి విస్తరణతో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం..
- 45 కోట్ల రూపాయలతో రహదారి విస్తరణ..
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, అమీన్ పూర్, అక్టోబర్ 22(సమయం న్యూస్)** :శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందించాలన్న లక్ష్యంతో చందానగర్ పరిధిలోని శ్రీదేవి థియేటర్ నుండి బంధం కొమ్ము మీదుగా మహాత్మా గాంధీ విగ్రహం వరకు 45 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపడుతున్న 150 అడుగుల రహదారి విస్తరణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని.. త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మున్సిపాలిటీ, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి రహదారి విస్తరణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బంధం కొమ్ము పరిధిలో ఎదురవుతున్న సమస్యలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం చేపడుతున్న రహదారి విస్తరణ పనుల అంశంలో సమస్యలు ఎదురైన వాటిని పరిష్కరిస్తూ ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు. నిత్యం వేలాది మంది ప్రయాణించే బంధం కొమ్ము రహదారి విస్తరణ పనులు పూర్తయితే ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేసి రహదారిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు ఆదేశించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావాల్సిన అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి

- అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ ఆదేశించారు

**వనపర్తి జిల్లా అక్టోబర్ 22(సమయం) :** బుధవారం అదనపు కలెక్టర్ కొత్తకోట మండల పరీధి లోని పాలెం రైతు వేదికలో, మదనాపూర్ రైతు వేదికల్లో వేర్వేరుగా వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు మండల స్థాయిలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావాల్సిన అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఖరీఫ్ 2025-26 సీజన్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సన్న, దొడ్డు రకం వరి ధాన్యాన్ని గుర్తించడంలో తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. వర్షాలు వస్తే ఇబ్బందులు లేకుండా టార్పాలిన్ లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే నిర్దేశించిన మిల్లులకు తరలించాలని చెప్పారు. గన్నీ బ్యాగులు సరిపడునన్ని అందుబాటులో ఉంచాలని సూచించారు. సమావేశంలో జిల్లా సివిల్ సప్లై డి ఎం జగన్, ఆర్డివో సుబ్రహ్మణ్యం, వ్యవసాయ అధికారులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వచ్చే నెలలో రామచంద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వజ్రోత్సవాలు

## - పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు , అక్టోబర్ 22(సమయం న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం పరిధిలోని రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏర్పాటుచేసి 75 సంవత్సరాలు పూర్తి కానున్న సందర్భంగా వచ్చే నెల నవంబర్ లో వజ్రోత్సవాలు నిర్వహించబోతున్నట్లు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్, మండల విద్యాధికారి పిపి రాథోడ్ తో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల చరిత్ర కలిగిన రామచంద్రపురం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన వేలాదిమంది విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్నారని తెలిపారు. నవంబర్ నెలలో పాఠశాల ఏర్పాటు చేసి 75 సంవత్సరాలు పూర్తికానున్న సందర్భంగా వజ్రోత్సవాల పేరుతో వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పాఠశాల ఆవరణలో పూర్తిస్థాయి-ంలో పచ్చదనం పెంపొందించాలని జిహెచ్ఎంసి హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు మంచినీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్ ను ఆధునికరించాలని సూచించారు. ప్రభుత్వం విద్యారంగంలో చేపడుతున్న విప్లవాత్మక సంస్కరణల మూలంగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఉత్తీర్ణత శాతం పెరగడంతో పాటు అడ్మిషన్లు సైతం దొరకని పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు.






**వికారాబాద్, అక్టోబర్,22(సమయం న్యూస్):** బుధవారం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వానాకాలం (ఖరీఫ్) 2025-26 ధాన్యం కొనుగోలు పై సన్నాహక మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ... వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలన్నారు. కొనుగోలు కేంద్రాలు నీటి నిలువలు నిలిచే ప్రాంతాల్లో కాకుండా ఎత్తైన ప్రదేశాల్లో అన్ని రకాల వాహనాల రవాణాకు అనుకూలంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు అయిన కరెంటు, నీటి వసతి, కూర్చోవడానికి కుర్చీలు, టెంట్ వంటి వసతులు కల్పించాలని ఆయన సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో కేంద్రం పేరు మద్దతు ధర టోల్ ఫ్రీ నంబర్ తో కూడిన ఫ్లెక్సీ ని ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో సన్నధాన్యం, దొడ్డు ధాన్యం వేరువేరుగా కౌంటర్లను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. సన్నధాన్యం నింపుకునే గోనెసంచులపై '%ూ%' అనే అక్షరాన్ని తప్పనిసరిగా ముద్రించాలని ఆయన తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో సన్నధాన్యం దొడ్డు ధాన్యం వేరువేరుగా లారీలలో మిల్లులకు రవాణా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఏ గ్రేడ్ వరి ధాన్యానికి 2389 రూపాయలు, సాధారణ రకం ధాన్యానికి 2369 మద్దతు ధరను నిర్ధారించడం జరిగిందని అలాగే సన్న ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయలు చొప్పున అదనంగా బోనస్ చెల్లించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో తూనిక యంత్రాలతో పాటు ధాన్యం శుభ్రపరిచే, తేమ శాతం కొలిచే యంత్రాలను మరియు టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులో చేర్చే విధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 135 కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయునట్లు , జిల్లాలో లక్ష 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించేందుకు అంచనాలు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి ప్రత్యేక అధికారులను నియమించడం జరుగుతుందని అదేవిధంగా మండల స్థాయిలో కూడా ప్రత్యేక అధికారులు ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎప్పటికప్పుడు పరిశీలించడం జరుగుతుందని ఆయన తెలిపారు. సన్నాహక మరియు శిక్ష కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి సుదర్శన్, జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం, జిల్లా సహకార అధికారి నాగార్జున, డీసీఎంఎస్ అధికారి శ్యాంసుందర్, వ్యవసాయ, ఐకెపి, పిఎసిఎస్ , డిసిఎంఎస్ అధికారులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా సైకిల్ రేస్‌లో ప్రతిభ చూపిన మనస్వి , గ్నాపిక, లను అభినందించిన వనపర్తి జిల్లా ఎస్పీ:రావుల గిరిధర్, ఐపీఎస్.,





**వనపర్తి అక్టోబర్ 22(సమయం ):** బుధవారం రోజు వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో వనపర్తి జిల్లా గోపాలపేట మండలంకు చెందిన కానిస్టేబుల్ కూతుళ్లు, సోదరీ మణులు 14 సంవత్సరాల లోపు వయస్సు విభాగంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన 5 కిలోమీటర్ల రోడ్ స్పీడ్ సైకిల్ రేస్‌లో ద్వితీయ మరియు తృతీయ బహుమతులు సాధించిన మనస్వి మరియు గ్నాపిక లను జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్, శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ... మన వనపర్తి చిన్నారులు మనస్వి, గ్నాపిక లు చూపిన పట్టుదల, కృషి నిజంగా స్ఫూర్తిదాయకం. వారి ప్రతిభ వనపర్తి జిల్లాకు గర్వకారణం మాత్రమే కాదు, పిల్లలందరికీ ప్రేరణ కూడా. ఇద్దరూ పోలీసు కుటుంబానికి చెందిన కానిస్టేబుల్ కుమార్తెలు కావడం గర్వంగా ఉందని పోలీసు కుటుంబాల పిల్లలు విద్యా రంగం, క్రీడా రంగంలో ఇలాగే మెరుగుతూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని క్రీడలు కేవలం పోటీలు కాదు వ్యక్తిత్వ వికాసానికి మార్గదర్శకాలు. మనస్వి, గ్నాపిక లు చూపిన క్రమశిక్షణ, పట్టుదల ప్రతీ తల్లిదండ్రికి స్ఫూర్తి. వీరి విజయాలు రేపటి భారతదేశానికి క్రీడా శక్తిని గుర్తు చేస్తున్నాయని ఇలాంటి ప్రతిభావంతుల భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో రాణించి వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ గారు అన్నారు. ఎస్పీ గారు తల్లిదండ్రులు, కోచ్‌ల కృషిని ప్రశంసిస్తూ, వారి మార్గదర్శకత్వం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, రిజర్ ఇన్స్పెక్టర్, శ్రీనివాసులు, విద్యార్థినిల తండ్రి నాగరాజు గౌడ్, తదితరులు ఉన్నారు

# అభివృద్ధి పనులపై కార్పొరేటర్ శ్రవణ్ సమీక్ష



**మల్కాజిగిరి అక్టోబర్ 22( సమయం న్యూస్).:** మల్కాజ్గిరి సర్కిల్ మున్సిపల్ కార్యాలయం వద్ద మల్కాజ్గిరి కార్పొరేటర్ బుధవారం ఇంజనీరింగ్ అధికారులతో అభివృద్ధి పనుల పైన సమీక్ష చేశారు ఈ సందర్భంగా సఫిల్గుడాలో గుర్రపు డెక్క తీసివేత మరియు సుందరీ కరణ పనుల పైన చర్చిస్తూ రాంకీ వారు గుర్రపుడెక్క ఎత్తేటువంటి వాహనాలను పంపట్లేదని అధికారులు చెప్పగా రాంకీ అధికారి గోవర్ధన్ తో మాట్లాడి వాహనాలకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయాలని ఆదేశించారు వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని, విష్ణుపురి ఎక్ససైజ్ కార్యాలయం వద్ద పెండింగ్లో ఉన్నటువంటి సిసి రోడ్డును పూర్తి చేయాలని అధికారులునుకోరారు వినాయక్ నగర్ మెయిన్ రోడ్డు పైన వేస్తున్నటువంటి పైప్ లైన్ పనులను పరిశీలించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు సర్దార్ పటేల్ నగర్ లో వర్షపు నీటి అరికట్టేందుకు సాంక్షన్ చేయబడినటువంటి ఐరన్ గ్రీటింగ్ పరులను వెంటనే టెండర్ పిలవాలన్నారు సఫిన్ గూడా రైల్వే గేటు వద్ద అసంపూర్తి గా ఉన్నా సిసి రోడ్డు పనులను పూర్తి కూడా పూర్తి చేయాల న్నారూ. జిహెచ్ఎంసి స్థాయిలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పూర్తి అయ్యే లోపల పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణ్, డి.ఈ మహేష్, ఏ.ఈ నవీన్ ఇతర విభాగాల అధికారులు తదితరులు.పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఆర్.గురునాథ్ రెడ్డిని హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసిన కే డీ పీ, జేఏసీ నాయకులు



**కొడంగల్ మున్సిపాలిటీ (మం)అక్టోబర్,22(సమయం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర పోలీస్, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డిని కొడంగల్ అభివృద్ధి, పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు మర్యాద పూర్వకంగా బుధవారం హైదరాబాద్ లో కలిశారు. మెడికల్, వెటర్నరీ, నర్సింగ్, సమీకృత గురుకుల పాఠశాలలు, కళాశాలలను కొడంగల్ లోనే ఏర్పాటు చేయాలని, కొడంగల్ పట్టణంలో రోడ్లకు ఇరువైపులా ఇల్లు కోల్పోతున్న వారికి న్యాయం జరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని కోరారు. ఇందుకు స్పందించిన పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఆర్.గుర్నాథ్ రెడ్డి కచ్చితంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి కొడంగల్ లోనే ఏర్పాటు చేసేలా ప్రయత్నిస్తానని తెలిపినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ అభివృద్ధి, పరిరక్షణ, ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ కోట్రీక లక్ష్మీనారాయణ గుప్తా, కో కన్వీనర్ లు గంటి సురేష్ కుమార్, ఎరన్ పల్లి శ్రీనివాస్, పవన్ కుమార్ లాహోటి, భీమరాజ్, సూర్య నాయక్,గోపాల్, తదితరులు ఉన్నారు.

# ఇందిరా మహిళా శక్తి భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు నాణ్యత తో చేపట్టాలి.
- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ( గ్రామీణం) అక్టోబర్22( సమయం న్యూస్,):** మండలంలోని నాగ్నాయిపేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవనం పనులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భవన నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. భవన నమూనా మ్యాపులను పరిశీలించి, అవసరమైన సవరణలపై సూచనలు చేశారు. భవన నిర్మాణం నాణ్యతా పాటించి , సమయానికి పూర్తి కావాలని, సరిపడ మెన్, మెటీరియల్ పెంచుకొని పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక ప్రదేశం కేటాయించాలన్నారు. భవనం చుట్టూ హద్దుల గుర్తులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి భవనాలు రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతను పెంపొందించేందుకు చేపట్టిన ప్రాధాన్యమైన కార్యక్రమమనికలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు నిర్మాణ పనుల పురోగతిని పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ పట్టణంలోని బంగాల్‌పేట్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చేందుకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపడుతోందని, పనులను నాణ్యవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిధుల కొరత లేనందున దశలవారీగా నిధులు విడుదల చేయడం జరుగుతుందని, అధికారులు పర్యవేక్షణను క్రమం తప్పకుండా కొనసాగించాలని కలెక్టర్ అన్నారు. నిరుపేద లబ్ధిదారుల తమ సొంత ఇంటి కలను నెరవేర్చినందుకు ప్రభుత్వానికి, కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ చందు జాదవ్, డీఈ తుకారం రాథోడ్, ఏఈఈ చందన్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసీల్దార్లు ప్రభాకర్, రాజు, ఎంపీడీవో గజానన్, హౌసింగ్, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

## పోలీస్ జాగృతి కార్యక్రమాలతో ప్రజల్లో చైతన్యం రావాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**హన్మకొండ అక్టోబర్22( సమయం న్యూస్):** పోలీస్ జాగృతి కళా బృందం నిర్వహించే సంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకరావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమీషనరేట్ పోలీస్ జాగృతి కళా బృందం సభ్యులతో వరంగల్ పోలీస్ కమిషనర్ తన కార్యాలయం లో ముచ్చటించారు. ఈ సందర్బంగా జాగృతి కళా బృందం గ్రామాల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఏ ఏ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు మొదలైన విషయాలను సీపీ కళా బృందం ఇంచార్జి ఏ.ఎస్.ఈ నాగమణి ని అడిగి తెలుకున్నారు. అనంతరం సీపీ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ప్రజలకు సైబర్ నేరాలు, రోడ్ సేఫ్టీ, మూఢ నమ్మకాలు,షీ టీం, డయల్ 100, మత్తు పదార్థాలపై అవగాహన కల్పించే రీతిలో గ్రామీణ ప్రజలకు అర్థమయ్యే రీతిలో కథాంశాలతో ప్రదర్శనలు ఇవ్వాలని. అదే విధంగా కేవలం కథాంశాలే కాకుండా గత మూడు సంత్సరాలు గా సంబంధించి పూర్తి వివరాలను ప్రజలకు వివరించడంతో పాటు జరిగిన నష్టలపై ప్రజలకు వివరించాలని, ముఖ్యంగా కార్యక్రమాల నిర్వహణ కోసం కళా బృందం సభ్యులు ఒక నెల ముందుగానే చక్కటి ప్రణాళిక ను రూపొందించుకోవడంతో పాటు, సంబంధిత అధికారుల నుండి పూర్తి సమాచాన్ని సేకరించుకోవాలని బృందం సభ్యులకు తెలపడంతో పాటు, కళా బృందం కార్యాచరణపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిందిగా ఏసీపీ ఎస్. బి 2 జాన్ నర్సింహులుకు సీపీ సూచించారు. సీపీతో ముచ్చటించిన వారిలో హెడ్ కానిస్టేబుళ్ళు విలియమ్, రత్నయ్య, వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ పూల్ సింగ్ తో పాటు హోంగార్డ్స్ పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి దన్ ధన్య కృషి యోజన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి

• జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్




**జనగాం అక్టోబర్ 22( సమయం న్యూస్) :** వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరచి... స్థిరమైన పద్ధతులను ప్రోత్సహిస్తూ.. గ్రామీణ జీవనోపాధిని మెరుగుపరచడానికి రూపొందించిన సమగ్ర వ్యవసాయ కార్యక్రమయిన ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకానికి దేశ వ్యాప్తంగా ఎంపిక అయిన 100 జిల్లా లో జనగాం ఒకటి

ఈ నేపథ్యంలో కార్యక్రమ అమలు కై వివిధ శాఖల ద్వారా చేపట్టాల్సిన కార్యాచరణ పైన మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత అధికారులతో కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సమీక్షించారు ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నమూనా ప్రకారం శాఖల వారీగా...వివిధ పథకాల వారీగా ఏ ఏ అంశాల లో కార్యాచరణ రూపొందించవచ్చో తెలియజేశారుఅనంతరం మాట్లాడుతూ... జిల్లా అభివృద్ధి కోసం వివిధ శాఖల అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవాలో క్షేత్ర స్థాయి లో పరిశీలించి... కార్యాచరణను త్వరగా రూపొందించాలన్నారుకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలే కాకుండా ల ద్వారా, పబ్లిక్, ప్రయివేట్, పార్ట్నర్షిప్ ద్వారా అమలు అయ్యే కార్యక్రమాలను కూడా సూచించ వచ్చాన్నారుఈ సమావేశం లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి, సిపిఓ, డిసిఓ, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, జిల్లా మత్స్యశాఖ అధికారి, ఏవో కలెక్టరేట్, %ూణవీ%, తదితరులు పాల్గొన్నారు

# కఠినమైన పాఠ్యాంశాలు నేర్పించేందుకు "బుధవారం బోధన"

• జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

• మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలన



**కరీం నగర్ రూరల్ అక్టోబర్22( సమయం న్యూస్):** విద్యార్థులకు కఠినమైన పాఠ్యాంశాలను నేర్పించేందుకు బుధవారం బోధన కార్యక్రమం ఉపకరిస్తుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రతి బుధవారం అన్ని పాఠశాలల్లో బుధవారం బోధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం బోధన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పర్యవేక్షించారు. మధ్యాహ్నం భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. 9వ తరగతి విద్యార్థులతో పాఠాలు చదివించారు. ప్రతి విద్యార్థితో పాఠాన్ని చదివిస్తూ స్పష్టంగా అర్థవంతంగా చదివేందుకు మెళకువలు నేర్పారు. ప్రతి విద్యార్థి నోట్ బుక్ లో రైటింగ్ తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ బుధవారం బోధనలో ఏదైనా సబ్జెక్టులోని కఠినమైన పాఠాన్ని ఎంచుకొని చదవాలని అన్నారు. శ్రద్ధ అంకితభావంతో నేర్చుకోవాలని సూచించారు. బుధవారం బోధన కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్య ఇస్తూ కఠినమైన పాఠాల పట్ల దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.

**విద్యార్థులతో కలిసి భోజనం...** విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్ పిల్లలకు కొన్ని సూచనలు చేశారు. కూరలు ఎక్కువగా తినాలని, ఆకుకూరలు, గుడ్లు తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ఏ ఆహార పదార్థాల్లో ఏ పోషకాలు ఉంటాయని విద్యార్థులను ప్రశ్నిస్తూ వారికి వివరించారు. పాఠశాలలో విద్యార్థులకు ఏవైనా అవసరాలు ఉంటే వెంటనే కల్పించాలని విద్యాధికారిని ఆదేశించారు. విద్యార్థులు చేతులు కడుక్కునే చోట నల్లాలు లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తహసిల్దార్ రాజేష్, ఎంఈఓ రవీందర్ పాల్గొన్నారు.

# కె. జి.బి.వి ని తనిఖీ చేసిన కలెక్టర్



**దేవరకద్ర అక్టోబర్ 22( సమయం న్యూస్).:** దేవరకద్ర మండలం కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను బుధవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్. ముందుగా పాఠశాలలో ఆవరణను పరిశీలించి. పాఠశాల ఆవరణం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం కు అంచనాలు రూపొందించి ప్రతిపాదనలు పంపాలని పంచాయతీ రాజ్ ఈ ఈ ని ఆదేశించారు..10 వ తరగతి తెలుగు మీడియం తరగతి గదికి వెళ్ళి విద్యార్థులతో మాట్లాడారు మెనూ,ఆహార నాణ్యత ఎలా ఉంది విద్యార్థులని అడిగి తెలుసుకున్నారు.గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పదవ తరగతి వార్షిక పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత శాతం సాధించాలని అన్నారు ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. కేజీబీవీలో ఉన్న తరగతి గదులను, కంప్యూటర్ లాబ్ వంట గదులను, స్టోర్ రూమ్, తనిఖీ చేశారు. కేజీబీవీ స్టోర్ రూమ్ లో ఉన్నటువంటి వస్తువుల నాణ్యత, స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనం కూడా పరిశీలించారు. సాంబార్లో సొరకాయ, క్యారెట్ లేకుండా , నీళ్ల లాగా చేయడం గమనించి కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు ఫుడ్ కమిటీ ప్రతి రోజు పరిశీలించాలని మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశిం చారు.మెనూ పాటించక నాణ్యమైన భోజనం అందించక నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.కలెక్టర్ వెంట స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప ఎన్నిక ప్రచారం కోసం చేసే ప్రతి పైసా లెక్కించాలి

-వ్యయ పరిశీలకులు సంజీవ్ కుమార్ లాల్

ఏం సి సి , కంట్రోల్ రూమ్ మీడియా సెంటర్ పరిశీలన.




**హైదరాబాద్, అక్టోబర్ 22,( సమయం న్యూస్).:** జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో అభ్యర్థులు ప్రచారం కోసం చేసే ప్రతి పైసానులెక్కించి అభ్యర్థుల ఖాతాలో జమ చేయాలనివ్యయ పరిశీలకులు సంజీవ్ కుమార్ లాల్ అధికారులకు సూచించారు.బుధవారం ఉప ఎన్నిక వ్యయ పరిశీలకులు సంజీవ్ కుమార్ లాల్జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంసీఎంసీ, ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ రూమ్, ఎంసీసీ కంట్రోల్ రూం, 1950 ఫిర్యాదుల కేంద్రం , సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రాల పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అభ్యర్థుల ప్రచార ర్యాలీలు, బహిరంగ సభలు, రోడ్ షోలతో పాటు మీడియాలో వచ్చే ప్రకటనలు, పెయిడ్ న్యూస్ పై నిఘా ఉంచాలన్నారు. ర్యాలీలు, సభలు, రోడ్ షోలను రికార్డింగ్ చేయాలన్నారు. ఖర్చుల వివరాలను ఏరోజుకారోజు రికార్డుల్లో నమోదు చేయాలని వ్యయ పరిశీలకులు సంజీవ్ కుమార్ లాల్ అధికారులకు సూచించారు.ఎంసీసీ నోడల్ అధికారి నరసింహారెడ్డి, ఎంసీఎంసీ మెంబర్ సెక్రటరీ మామిండ్ల దశరథం, 24ఐ7 కంట్రోల్ రూమ్ ఓఎస్డి అనురాధ లు కేంద్రాల పనితీరును వ్యయ పరిశీలకులకు వివరించారు.ఆకస్మిక తనిఖీలో వ్యయ పరిశీలకుల వెంట చీఫ్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్ పి. వెంకటేశ్వర్ రెడ్డి ఉన్నారు.

**జిల్లా ఎన్నికల అధికారి తో వ్యయ పరిశీలకుల భేటీ**

తనిఖీ అనంతరం జిల్లా ఎన్నికల అధికారి తో వ్యయ పరిశీలకులు సంజీవ్ కుమార్ లాల్ జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లో భేటీ అయ్యారు.ఎన్నికలలో పార్టీలు, అభ్యర్థుల ఖర్చుల నమోదు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు తదితర అంశాలపై చర్చించారు.

# 'డేంజర్ బెల్స్' అధిష్టానంలో తీవ్ర ఆందోళన

• తెలంగాణ రాజకీయ సునామీ

**సమయం తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన కొద్ది కాలంలోనే ఢిల్లీ అధిష్టానం దృష్టిని ఆకర్షించే స్థాయిలో అంతర్గత సంక్షోభంలో కూరుకుపోయింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న పాలనపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అంతర్గత సమావేశంలో వ్యక్తం చేసినట్లుగా ప్రచారం అవుతున్న విమర్శలు, రాష్ట్ర రాజకీ యాల్లో పెను ప్రకంపనలు సృష్టించాయి. పాలమూరు జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేల ఫిర్యాదుల నేపథ్యంలో ఖర్గే చేసినట్లుగా చెబుతున్న వ్యాఖ్యలు, రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై అధిష్టానం విశ్వాసం సన్నగిల్లుతోందనేందుకు బలమైన సంకేతాలుగా మారాయి. రేవంత్ రెడ్డి ముందున్న ఈ పరిస్థితి అత్యంత క్లిష్టమైన అగ్నిపరీక్షగా పరిణమించింది.

**హామీల అమలులో డొల్లతనం :** అధిష్టానాన్ని ప్రధానంగా కలవరపెడుతున్న అంశం ఎన్నికల హామీల అమలులో వేగం లేకపోవడం. ముఖ్యంగా, ₹2 లక్షల రైతు రుణమాఫీ విషయంలో జరిగిన తీవ్ర జాప్యం రైతులలో తీరని అసంతృప్తికి కారణమైంది. దీనికి తోడు, బీసీ సామాజిక వర్గం ఆకాంక్షిస్తున్న 42% రిజర్వేషన్లు, సంక్షేమ హామీలు నెరవేరకపోవడం వలన బీసీలు పార్టీకి దూరమయ్యారనే నివేదికలు ఢిల్లీకి చేరాయి. సాంప్రదాయకంగా పార్టీకి అండగా ఉండే ఈ వర్గాలు దూరమైతే, మళ్లీ అధికారంలోకి రావడం 'కల్ల' అనే నిరాశపూరిత విశ్లేషణ హైకమాండ్‌కు చేరినట్లు తెలుస్తోంది.

**'వాటాల' పాలన!...** పార్టీ ప్రతిష్టను తీవ్రంగా దెబ్బతీసిన మరో అంశం అవినీతి ఆరోపణలు, మంత్రుల మధ్య నిధుల పంపకాల (వాటాలు) విషయంలో తలెత్తుతున్న అంతర్గత కుమ్ములాటలు. మంత్రుల తీరు 'ప్రజల కోసం కాదు... డబ్బులు దోచుకోవడానికే' అన్నట్లుగా మారిందనే భావన పార్టీ విశ్వసనీయతను దెబ్బతీసింది. రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ఎంపిక చేయడం 'తప్పైంది' అని ఖర్గే వ్యాఖ్యానించినట్లుగా వచ్చిన కథనాలు, అధిష్టానం పాలనా వైఫల్యాన్ని, అవినీతి ఆరోపణలను ఎంత తీవ్రంగా పరిగణిస్తోందో తెలియజేస్తున్నాయి.

**'ఫ్రీ బస్' కూడా తిరకాసే %-% వ్యూహాత్మక లోపం**

మహిళలకు ఎంతో ఉపయోగకరంగా భావించిన మహాలక్ష్మి (ఫ్రీ బస్) పథకం కూడా పార్టీకి పూర్తిగా సానుకూల ఫలితాన్ని ఇవ్వలేదనే విశ్లేషణ అధిష్టానాన్ని ఆందోళనకు గురిచేసింది. ఈ పథకం ఆర్థిక నిర్వహణ లోపాలు, ఇతర వర్గాలపై దాని పరోక్ష ప్రభావం, రవాణా వ్యవస్థపై పెరిగిన ఒత్తిడి వంటి అంశాలు ప్రతికూల ఫీడ్‌బ్యాక్‌కు దారితీశాయి. సానుకూల పథకం కూడా వ్యతిరేకతకు దారి తీయడం, రాష్ట్ర నాయకత్వం యొక్క సుదూర పాలనా వ్యూహాలు లోపభూయిష్టంగా ఉన్నాయనే సందేహాలను అధిష్టానంలో పెంచింది.

**డామేజ్ కంట్రోల్ తప్పనిసరి...** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధంగా సంక్షోభంలో చిక్కుకోవడం కేవలం రాష్ట్రానికే పరిమితం కాదు. ఇది జాతీయ స్థాయిలో పార్టీ విశ్వసనీయతను తీవ్రంగా దెబ్బతీస్తుంది. రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్షాలు ఈ వైఫల్యాలను ప్రధాన అస్త్రాలుగా వాడుకునే ప్రమాదం ఉంది. అందుకే, అధిష్టానం తక్షణమే నష్ట నివారణ (డామేజ్ కంట్రోల్) చర్యలు చేపట్టాలని చూస్తోంది. ఈ పరిస్థితులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కీలకమైన మార్పులు లేదా పార్టీలో పెద్ద ప్రక్షాళన జరగవచ్చనే సంకేతాలను ఖర్గే వ్యాఖ్యలు బలంగా ఇస్తున్నాయి.

**విశ్వాసం గెలిస్తేనే మనుగడ...** ఏఐసీసీ అధ్యక్షుడు చేసిన ఈ విమర్శలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చివరి హెచ్చరిక వంటివి. తన నాయకత్వంపై, పాలనపై వస్తున్న ఆరోపణలను ఆయన తక్షణమే సరిదిద్దుకోవాలి. హామీల అమలును వేగవంతం చేస్తూ, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం మరియు పార్టీని బీసీ వర్గాలకు దగ్గర చేయడం ద్వారా మాత్రమే ఆయన కోల్పోయిన మద్దతును తిరిగి గెలుచుకోగలరు. లేదంటే, ఈ అంతర్గత 'విష జ్వాలలు' రేవంత్ నాయకత్వాన్ని, పార్టీ భవిష్యత్తును పాతాళగరిడిలా మింగేసే ప్రమాదం పొంచి ఉంది.

# రైతులు దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

• ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్ లోనే ధాన్యాన్ని విక్రయించాలి.



**కౌడిపల్లి ( మెదక్) అక్టోబర్22( సమయం న్యూస్):** బుధవారం కౌడిపల్లి మండల వెల్మ కన్నె గ్రామంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి, ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రంన్నీ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా వ్యాప్తంగా 498 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో దాదాపు 100 కేంద్రాల్లో దాన్యం రావడం మొదలైంది అన్నారు. కేంద్రాల దగ్గర రైతులు ధాన్యాన్ని ఆరబెడుతున్నారని అందులో మాయిచ్చరైన ధాన్యానికి టోకెన్ అందిస్తున్నామని తెలిపారు. టోకెన్ అందించడంతోపాటు మిల్లులకు కూడా ట్యాగింగ్ ఇచ్చేస్తున్నామన్నారు. ధాన్యం సరఫరాకు వాహనాలన్నీ సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు బిల్లులు త్వరగా చెల్లించేందుకు కూడా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. రామాయంపేట మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రవాణా అవుతుందని తెలిపారు.రైతులు దళారులను నమ్మి రైతులు మోస పోవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్ లోనే ధాన్యాన్ని విక్రయించాలని వెల్లడించారు.,మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన గుణాత్మక విద్యకు సోపానాలని, . ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద పిల్లలందరూ కూడా నాణ్యమైన విద్యద్వారా అభివృద్ధి పథంలోకి రావాలని దానికి ఉపాధ్యాయులపై ఆధారపడి ఉందని, కావున విద్యార్థులకు లెక్కలు మరియు ఆంగ్లం మీద పట్టు సాధించే విధంగా తర్ఫీది ఇవ్వాలని తెలిపారు. విద్యార్థులతో 30 నిమిషాల సేపు పాఠ్యాంశాలపై వివిధ ప్రశ్నలు అడగడం వారితో ముచ్చటించడం జరిగింది. ఉపాధ్యాయిని పదినిమిషాలు పాఠం చెప్పించి తర్వాత ఆమెను అభినందించారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి, చిన్నారులకు, బాలింతలకు

అంగన్వాడీ కేంద్రం అమలు చేస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకుని, చిన్నారుల సామర్థ్యాలను పరిశీలించారు. . అనంతరం నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. గ్రామానికి ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, గ్రామంలో ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని . అవి ఏ ఏ దశలల్లో ఉన్నాయని తెలుసుకున్నారు.

ఇప్పటి వరకు అయినంత వరకు లబ్ధిదారుల అకౌంట్ కి డబ్బులు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు అన్ని బిల్లులు వచ్చాయా లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# తెలంగాణ తల్లి విగ్రహా నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**నిర్మల్ అక్టోబర్22( సమయం న్యూస్).:** బుధవారం కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహ పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. విగ్రహ నిర్మాణానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిపాదించిన నమూనాలో, అత్యంత నాణ్యంగా తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పన జరగాలన్నారు. నిర్ణీత గడువులోగా విగ్రహ నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షకులు సూర్యారావు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందజేత




**ఆదిలాబాద్ అక్టోబర్22( సమయం న్యూస్).:** ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో పర్యాటకంపై ఆసక్తి పెంపొందించేందుకు గత నెల 19వ తేదీన జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన, డ్రాయింగ్, ఉపోద్ఘాతం పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యాటకం రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో ప్రకృతి సౌందర్యం, జలపాతాలు, గిరిజన సంస్కృతి, చారిత్రక ప్రదేశాలు పర్యాటక ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు. విద్యార్థులు ఈ సంపదను తెలుసుకొని ప్రపంచానికి పరిచయం చేసే దిశగా ఆలోచించాలని తెలిపారు. అనంతరం విజేతలకు సర్టిఫికెట్లు, ట్రోఫీలు కలెక్టర్ అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా పర్యాటక అధికారి రవికుమార్, గైడ్ లింగన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

23-10-25 Samayam_Layout 1 10/23/2025 2:41 AM Page 11



# రెండో వన్డేకు సిద్ధమైన భారత్

### అడిలైడ్ వేదికగా ఆసీస్‌తో రెండో వన్డే
### టీమ్ఇండియాజట్టులో కీలక మార్పులు?
### వాషింగ్టన్ సుందర్‌పై వేటుపడే అవకాశం
### కుల్దీప్‌ను జట్టులోకి తీసుకునే అవకాశాలు




ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో తొలి వన్డేలో ఓటమి పాలైన భారత్ కీలకమైన రెండో వన్డేకు సిద్ధమైంది. నేడు అడిలైడ్ వేదికగా ఇరుజట్లు మధ్య రెండో వన్డే జరగనుంది. తొలి మ్యాచ్‌లో అన్ని విభాగాల్లో విఫలమైన భారత్ ఈ మ్యాచ్‌లో గెలుపే లక్ష్యంగా నెట్స్?లో చెమటోడుస్తుంది. సిరీస్‌లో నిలవాంటే భారత్?కు ఈ మ్యాచ్‌లో విజయం తప్పనిసరి. ఈ నేపథ్యంలో మ్యాచ్?పై మరింత ఆసక్తి నెలకొంది. ఈ మ్యాచ్?కు ఆతిథ్యం ఇస్తున్న ఓవల్ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలం కావడంతో భారీ స్కోర్లు నమోదు అయ్యే ఛాన్స్ ఉంది. టాస్ గెలిచిన జట్టు ముందుగా బ్యాటింగ్ ఎంచుకునే చేసే అవకాశం ఉంది. మ్యాచ్ సాగే కొద్దీ పిచ్ స్పిన్నర్లకు అనుకూలంగా మారనుంది. తొలి వన్డేకు అంతరాయం కలిగించిన వర్షం రెండో వన్డేలోనూ ప్రభావం చూపే సూచనలు కనిపిస్తున్నాయి. అడిలైడ్‌లో ప్రస్తుతం వర్షాలు పడుతున్న నేపథ్యంలో మ్యాచ్‌పై అభిమానుల్లో ఆందోళన నెలకొంది. మ్యాచ్ రోజు వర్షం ముప్పు తక్కువగానే ఉంటుందని వాతావరణ శాఖ చెబుతోంది. ఒత్తిడిలో బరిలోకి దిగుతున్న టీమ్ఇండియా తుది జట్టులో పలు మార్పులు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఫామ్‌లో ఉన్న కుల్దీప్ యాదవ్ తుది జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. దీంతో వాషింగ్టన్ సుందర్‌పై వేటు పడనుంది. అయితే నితీశ్ కుమార్ రెడ్డిని తప్పించి కుల్దీప్‌ను జట్టులోకి తీసుకునే అవకాశాలు కూడా ఉన్నాయి. కానీ, నితీశ్ బ్యాటింగ్?లో ప్రభావం చూపే ఛాన్స్ ఉండడం అతడికి కలిసొచ్చే అంశం. ఇక తొలి వన్డేలో విఫలమైన హర్షిత్ రాణా స్థానంలో ప్రసిద్ధ్‌కృష్ణకు జట్టులో స్థానం కల్పించవచ్చు. టీమ్ఇండియా స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ తొలి మ్యాచ్?లో తీవ్రంగా నిరాశపర్చారు. రోహిత్ 8 పరుగులు బాదితే, విరాట్ అసలు పరుగుల ఖాతానే తెరవకుండానే పెవిలియన్ చేరాడు. దీంతో ఈ మ్యాచ్‌లోనైనా సీనియర్లు రాణించాలని అభిమానులు కోరుకుంటున్నారు. కెప్టెన్‌గా, బ్యాటర్‌గా శుభ్?మన్ గిల్ కూడా రాణించాల్సి ఉంది. శ్రేయాస్ అయ్యర్ గాడిన పడాల్సి ఉండగా కేఎల్ రాహుల్, అక్షర్ పటేల్ ఫామ్ కొనసాగించాలి. పేసర్లు మహమ్మద్ సిరాజ్, అర్షదీప్ సింగ్‌లు రాణించాల్సిన అవసరం ఉంది. వర్షం అంతరాయం కలిగించిన తొలి వన్డేలో ఆసీస్ విజయం సాధించి సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో నిలిచింది. దాంతో అడిలైడ్ వన్డే టీమిండియాకు చావో రేవోగా మారింది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే సిరీస్‌లో నిలవనుంది. లేదంటే సిరీస్ ఆసీస్ కైవసం కానుంది. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. పెర్త్ వేదికగా జరిగిన తొలి వన్డేలో టీమిండియా ఇద్దరు స్పిన్ ఆల్‌రౌండర్లు, ముగ్గురు పేసర్లతో బరిలోకి దిగింది. స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను బెంచ్‌కే పరిమితం చేసింది. బ్యాటింగ్ డెప్త్ కోసం టీమిండియా మేనేజ్‌మెంట్ ఈ నిర్ణయం తీసుకుంది. అయితే కుల్దీప్ యాదవ్‌ను పక్కనపెట్టడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. 8 మంది బ్యాటర్లు ఎందుకు? అంటూ మాజీ క్రికెటర్లు మండిపడ్డారు. బ్యాటింగ్‌కు ప్రాధాన్యత ఇస్తే బౌలింగ్ బలహీనంగా మారుతుందని విమర్శించారు. ఈ క్రమంలోనే అడిలైడ్ వన్డేలో టీమిండియా కుల్దీప్ యాదవ్‌ను ఆడించే ఛాన్స్ ఉంది. అంతేకాకుండా అడిలైడ్ పిచ్ స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుంది. బంతి పాతబడిన తర్వాత స్పిన్నర్లకు అనుకూలిస్తోంది. ఈ క్రమంలోనే టీమిండియా ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగే అవకాశం కూడా ఉంది. తొలి వన్డేలో విఫలమైన హర్షిత్ రాణాపై వేటు వేసి కుల్దీప్ యాదవ్‌ను ఆడించవచ్చు. తద్వారా బ్యాటింగ్ డెప్త్‌తో పాటు బౌలింగ్ విభాగం కూడా పటిష్టం కానుంది. ఎక్స్‌ట్రా పేసర్‌గా నితీష్ కుమార్ రెడ్డి బాధ్యతలు పంచుకోనున్నాడు. ముగ్గురు పేసర్లతో ఆడాలని నిర్ణయిస్తే మాత్రం వాషింగ్టన్ సుందర్‌పై వేటు పడుతుంది. గంభీర్ ఏ నిర్ణయం తీసుకుంటాడో చూడాలి. ఈ ఒక్క మార్పు మినహా తుది జట్టులో పెద్దగా మార్పులు జరిగే ఛాన్స్ లేదు. తొలి వన్డేలో అక్షర్ పటేల్ అటు బ్యాటర్‌గా ఇటు బౌలర్‌గా సత్తా చాటాడు. కుల్దీప్ యాదవ్ బరిలోకి దిగితే 9వ స్థానంలో ఆడుతాడు. స్పెషలిస్ట్ పేసర్లుగా మహమ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్ ఆడనున్నారు. తొలి వన్డేలో పర్వాలేదనిపించిన బౌలర్లు రెండో వన్డేలో సత్తా చాటాల్సిన అవసరం ఉంది. యశస్వి జైస్వాల్, ప్రసిధ్ కృష్ణతో పాటు ధ్రువ్ జురెల్‌కు మరోసారి నిరాశే ఎదురవ్వనుంది.

మరోవైపు, ప్రత్యర్థి ఆస్ట్రేలియా తుది జట్టులోనూ మార్పులు ఉండే అవకాశం ఉంది. తొలి వన్డేకు దూరమైన స్పిన్నర్ ఆడమ్ జంపా, అలెక్స్ కేరీ తిరిగి జట్టుతో కలిశారు. వీరిద్దరూ తుది జట్టులో ఆడడం ఖాయంగా కనిపిస్తోంది. దీంతో మాథ్యూ షార్ట్, మిచెల్ ఓవెన్ బెంచ్‌కు పరిమితం కానున్నారు. కెప్టెన్ మిచెల్ మార్ష్ అదిరే ఫామ్‌లో ఉండడం ఆ జట్టుకు అతిపెద్ద బలం. ట్రావిస్ హెడ్ ఫామ్‌లోకి వస్తే ఆసీస్‌కు తిరుగుండదు. అటు జోష్ హేజిల్‌వుడ్, మిచెల్ స్టార్క్, నాథన్ ఎలిస్‌తో కూడిన బౌలింగ్ విభాగం మరోసారి భారత్ బ్యాటర్లకు సవాల్ విసరనుంది. మ్యాచ్ ఉదయం 9 గంటలకు ప్రారంభం కానుంది. అయితే ఈ అడిలైడ్ వన్డేకు కూడా భారీ అడ్డంకి ఏర్పడనుంది. ఈ మ్యాచ్‌కు కూడా వర్షం అంతరాయం కలిగించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అడిలైడ్‌లో వర్షాలు పడుతున్నాయి. మంగళవారం భారీ వర్షం కురిసింది. బుధవారం కూడా వరుణుడు ప్రభావం చూపించే అవకాశం ఉంది. మ్యాచ్ రోజుకు వర్షం ముప్పు తక్కువగానే ఉన్నప్పటికీ.. ఈ లోపు తడిగా ఉన్న మైదానాన్ని ఆరబెట్టడం కష్టంగా మారనుంది. ముఖ్యంగా పిచ్‌పై తడి లేకుండా చేసేందుకు మైదాన సిబ్బంది తీవ్రంగా కష్టపడుతున్నారు. ఇందుకోసం యూవీ లైట్లను ఉపయోగిస్తున్నారు. అవి ఎక్కువ వేడిని ప్రసరింపజేసి పిచ్ త్వరగా ఆరేందుకు తోడ్పడనున్నాయి. వర్షం లేని సమయంలో ఈ లైట్లను వాడి పిచ్‌ను ఆరబెడుతున్నారు. పెర్త్ వన్డే తరహాలో భారీ వర్షం రాకున్నా.. స్వల్ప చిరజల్లులతో ఆటకు అంతరాయం కలిగించే ఛాన్స్ ఉన్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. రోజంతా మైదానాన్ని మబ్బులు కమ్మేసే అవకాశాలు ఉన్నాయి. అడిలైడ్ పిచ్ ఆస్ట్రేలియాలోనే బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండే వికెట్. పిచ్ చాలా ఫ్లాట్‌గా ఉంటుంది. బౌన్స్ లభిస్తోంది. బ్యాటర్లకు స్వర్గధామంగా ఉంటుంది. ఆస్ట్రేలియాలోనే స్పిన్నర్లకు అనుకూలంగా ఉండే వికెట్ కూడా ఇదే. బంతి పాతబడిన తర్వాత స్పిన్నర్లకు పట్టు చిక్కుతుంది. భారత్ తమ అత్యుత్తమ స్పిన్నర్లతో బరిలోకి దిగే ఛాన్స్ ఉంది.

**వన్డే సిరీస్ జట్లు:**

టీమ్ఇండియా: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, ధ్రువ్ జురెల్.

ఆస్ట్రేలియా: మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, అలెక్స్ కారీ, కూపర్ కొన్నోలీ, బెన్ ద్వార్షుయిస్, నాథన్ ఎల్లిస్, కామెరాన్ గ్రీన్, జోష్ హాజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మిచెల్ ఓవెన్, మాథ్యూ రెన్షా, మాథ్యూ షార్ట్, మిచెల్ స్టార్క్, ఆడమ్ జంపా.

## నేడు న్యూజిలాండ్‌తో టీమిండియా కీలక పోరు

### అమీతుమీ తేల్చుకోనున్న భారత మహిళల జట్టు
### ఎక్స్‌ట్రా బ్యాటర్‌తో బరిలోకి దిగే ఛాన్స్
### రేణుక సింగ్ పై వేటు వేసే అవకాశం!!




మహిళల వన్డే ప్రపంచకప్ 2025 టోర్నీలో టీమిండియా కీలక పోరుకు సిద్ధమైంది. గురువారం న్యూజిలాండ్‌తో జరిగే లీగ్ మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత మహిళల జట్టు అమీతుమీ తేల్చుకోనుంది. వరుసగా మూడు పరాజయాలతో చతికిలపడిన భారత మహిళల జట్టు.. న్యూజిలాండ్‌ను ఓడించి మళ్లీ విజయాల బాట పట్టాలనుకుంటుంది. ఈ మ్యాచ్ గెలిస్తేనే హర్మన్‌సేన సెమీస్ అవకాశాలు సజీవంగా ఉండనున్నాయి. ఓడితే సెమీస్ సమీకరణాలు మరింత సంక్లిష్టంగా మారుతాయి. ఇప్పటికే టాప్-3లో నిలిచి ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, ఇంగ్లండ్ సెమీస్ బెర్త్‌లు ఖరారు చేసుకోగా.. నాలుగో స్థానం కోసం భారత్, న్యూజిలాండ్ పోటీ పడుతున్నాయి. ఈ క్రమంలోనే ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. గత మూడు మ్యాచ్‌ల్లో టీమిండియా విజయం ముంగిట బొక్కాబోర్లా పడింది. ముఖ్యంగా ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌ను ఒత్తిడి తట్టుకోలేక చేజేతులా చేజార్చుకుంది. చావో రేవో మ్యాచ్‌లో ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో టీమిండియా ఉంది. టీమ్ కాంబినేషన్‌లో స్వల్ప మార్పులు చేసే అవకాశం ఉంది. ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లో ఎక్స్‌ట్రా బౌలర్‌ను తీసుకున్న టీమిండియా.. బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్‌పై వేటు వేసింది. ఆమె స్థానంలో రేణుకా సింగ్‌ను తీసుకుంది. ఆరంభంలో భారత బౌలర్లు విఫలమైనా.. చివర్లో చెలరేగి ఇంగ్లండ్‌ను కట్టడి చేశారు. ఈ క్రమంలోనే న్యూజిలాండ్‌తో మ్యాచ్‌లో టీమిండియా ఇదే కాంబినేషన్‌ను కొనసాగిస్తుందా? లేక ఎక్స్‌ట్రా బ్యాటర్‌గా జెమీమాను ఆడిస్తుందా? అనేది చూడాలి. జెమీమాను ఆడించే అవకాశాలే ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మ్యాచ్ జరిగే నవీ ముంబై పిచ్.. బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండనుంది. డ్యూ ప్రభావం చూపనుంది. ఈ క్రమంలోనే టీమిండియా ఎక్స్‌ట్రా బ్యాటర్‌తో బరిలోకి దిగే ఛాన్స్ ఉంది. అయితే ఈ మ్యాచ్‌కు వర్షం ముప్పు పొంచి ఉంది. మిగతా కాంబినేషన్‌లో పెద్దగా మార్పులు జరిగే అవకాశం లేదు. ఓపెనర్ స్మృతి మంధాన సూపర్ ఫామ్‌లో ఉండగా.. ప్రతికా రావల్ మెరుపులు మెరిపించాల్సి ఉంది. హర్లీన్ డియోల్ కూడా చెలరేగితే భారత్‌కు తిరుగుండదు. హర్మన్‌ప్రీత్ కౌర్ కూడా ఫామ్‌లోకి వచ్చింది. రిచా ఘోష్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అమన్‌జోత్ కౌర్, దీప్తి శర్మ కూడా మెరుగ్గానే రాణిస్తున్నారు. ఛేజింగ్‌లో సెటిల్ అయిన బ్యాటర్ మ్యాచ్ ముగిసే వరకు క్రీజులో ఉండాల్సిన అవసరం ఉంది. ఈ విషయంపై టీమిండియా వర్క్ చేయాల్సి ఉంది. బౌలర్లుగా క్రాంతి గౌడ్, శ్రీచరణి, దీప్తి శర్మ, స్నేహ్ రాణా పర్వాలేదనిపిస్తున్నారు. సమష్టి ప్రదర్శన కనబరిస్తేనే టీమిండియాకు విజయం దక్కనుంది. మధ్యాహ్నం 3 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కానుండగా.. జియో హాట్‌స్టార్, స్టార్ స్పోర్ట్స్‌లో ప్రత్యక్ష ప్రసారం కానుంది.

**భారత తుది జట్టు(అంచనా):**

స్మృతి మంధాన, ప్రతికా రావల్, హర్లీన్ డియోల్, హర్మన్‌ప్రీత్ కౌర్, రిచా ఘోష్, అమన్‌జోత్ కౌర్, స్నేహ్ రాణా, దీప్తి శర్మ, రేణుక సింగ్/జెమీమా రోడ్రిగ్స్, క్రాంతి గౌడ్, శ్రీ చరణి.



## నీరజ్ చోప్రాకు అరుదైన గౌరవం

భారతదేశ స్టార్ ఒలింపిక్ అథ్లెట్ నీరజ్ చోప్రాకు బుధవారం భారత సైన్యంలో లెఫ్టినెంట్ కల్నల్ పదవి లభించింది. క్రీడల్లో ఆయన సాధించిన గొప్ప విజయాలు, యువతను ప్రేరేపించినందుకు నీరజ్‌కు ఈ గౌరవం దక్కింది. ఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సైనిక దళాల అధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది సమక్షంలో ఆయనకు ఈ పదవిని అందజేశారు. నీరజ్ చోప్రా నాయిబ్ సుబేదార్ హోదాలో 2016లో భారత సైన్యంలో చేరారు. 2021లో ఆయనకు పదోన్నతి లభించి సుబేదార్ పదవిని పొందారు. ది గెజెట్ ఆఫ్ ఇండియా ప్రకారం.. ఈ నియామకం ఏప్రిల్ 16 నుండి అమలులోకి వచ్చింది. 2016లో ఆయన భారత సైన్యంలో చేరారు. అథ్లెటిక్స్‌లో నిరంతర మంచి ప్రదర్శన కారణంగా 2018లో అర్జున అవార్డుతో సత్కారం పొందారు.. ఆ తర్వాత మూడేళ్లకు ఆయన టోక్యో ఒలింపిక్స్‌లో పురుషుల జావెలిన్ త్రోలో బంగారు పతకం సాధించి చరిత్ర సృష్టించారు. ఈ ఒక్క విజయంతో ఆయన భారతదేశంలోని లక్షలాది మంది యువతకు స్ఫూర్తినిచ్చారు. 2021లో ఆయనకు ఖేల్ రత్న అవార్డు లభించింది. నీరజ్ చోప్రా భారత అథ్లెటిక్స్‌కు చేసిన కృషి అసమానమైనది. 2022లో ఆయనకు పరమ విశిష్ట సేవా పతకం లభించింది, ఇది భారత సైన్యం ద్వారా అందించబడే అత్యున్నత గౌరవం. ఈ అన్ని విజయాల మధ్య నీరజ్ చోప్రా కారణంగా భారతదేశంలో అథ్లెటిక్స్ మరియు జావెలిన్ త్రో ఒక కొత్త క్రీడా తరంగాన్ని సృష్టించాయి. ఆయన విజయం అనేక మంది యువతకు ఈ క్రీడను ఎంచుకోవడానికి ప్రేరణగా నిలిచింది. జావెలిన్ త్రోలో నిరంతరం లభిస్తున్న విజయాల ఆధారంగా ఆయనకు 2022లో సుబేదార్ మేజర్ పదవికి పదోన్నతి లభించింది. అదే సంవత్సరంలో ఆయనకు భారతదేశ నాల్గవ అత్యున్నత పౌర పురస్కారం అయిన పద్మశ్రీ అవార్డుతో సత్కరించబడ్డారు. నీరజ్ చోప్రా చివరిసారిగా ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో పోటీపడ్డారు, అక్కడ ఆయన ఎనిమిదవ స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అయినప్పటికీ ఆయన ప్రదర్శన ఎప్పుడూ దేశానికి గర్వకారణంగా నిలుస్తుంది.


## ఇషాన్ కిషన్‌కు భారీ డిమాండ్



ఇండియన్ ప్రీమియర్ లీగ్?లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఆడుతున్న వికెట్ కీపర్, బ్యాట్స్‌మెన్ ఇషాన్ కిషన్?కు భారీ డిమాండ్ ఏర్పడింది. ఐపీఎల్ 2026 కోసం మూడు జట్లు ఆయనను కొనుగోలు చేయాలని చూస్తున్నాయని సమాచారం. ఈ మూడు జట్లు ఇషాన్ కిషన్‌ను తమ జట్టులో చేర్చుకోవడానికి ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్నాయి. ట్రేడ్ ద్వారా లేదా పూర్తి డబ్బుతో కొనుగోలు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇషాన్ కిషన్ ఐపీఎల్ 2024 వరకు ముంబై ఇండియన్స్?లో భాగంగా ఉన్నారని, అయితే ఆ తర్వాత ముంబై ఆయనను కొనసాగించలేదని, ఐపీఎల్ 2025 వేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ 11.25 కోట్ల రూపాయల భారీ మొత్తానికి ఇషాన్ కిషన్‌ను కొనుగోలు చేసిందని తెలిసిందే. ఇషాన్ కిషన్‌ను కొనుగోలు చేయడానికి ముంబై ఇండియన్స్ ఆసక్తి చూపింది. వీరితో పాటు కోల్‌కతా నైట్ రైడర్స్, రాజస్థాన్ రాయల్స్ కూడా ఇషాన్ కిషన్‌ను తమ జట్టులో చూడాలని కోరుకుంటున్నాయి. ఇప్పుడు సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇషాన్ కిషన్‌ను విడుదల చేస్తుందా లేదా అనేది చూడాలి. సన్‌రైజర్స్ హైదరాబాద్ యజమాని కావ్యా మారన్ ఈ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో అనేది ఆసక్తికరంగా మారింది. ఇషాన్ కిషన్ ఐపీఎల్ 2025లో మంచి ప్రదర్శన చేశాడు. పెద్ద విషయం ఏమిటంటే, ఆయన సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున తన మొదటి మ్యాచ్‌లోనే సెంచరీ సాధించాడు. అయితే ఆ తర్వాత ఆయన మొత్తం సీజన్‌లో మరో హాఫ్ సెంచరీ మాత్రమే చేయగలిగాడు. ఆయన 14 మ్యాచ్‌లలో 35.40 సగటుతో 354 పరుగులు చేశాడు. ఆయన స్ట్రైక్ రేట్ 150 కంటే ఎక్కువగా ఉంది. ఇషాన్ గణాంకాలు బాగున్నాయి. ముఖ్య విషయం ఏమిటంటే, ఆయన వికెట్ కీపర్ కూడా, భారతదేశంలోని టాప్ బ్యాట్స్‌మెన్‌లలో ఒకడు. ఇషాన్ కిషన్ ఐపీఎల్ కెరీర్ అద్భుతంగా ఉంది. ఈ ఆటగాడు 119 మ్యాచ్‌లలో 29.11 సగటుతో 2998 పరుగులు చేశాడు. ఆయన ఇప్పటివరకు 17 హాఫ్ సెంచరీలు, ఒక సెంచరీ సాధించాడు. మంచి విషయం ఏమిటంటే, ఇషాన్ కిషన్ ఐపీఎల్‌లో నిలకడగా మంచి ప్రదర్శన చేస్తూ వస్తున్నాడు. 2019 నుండి ఈ ఆటగాడు ఐదు సీజన్‌లలో 300 కంటే ఎక్కువ పరుగులు చేశాడు.

23-10-25 Samayam_Layout 1 10/23/2025 2:41 AM Page 12







# ఆర్‌టీ76తో వస్తున్న మాస్‌మహారాజ్ రవితేజ

అభిమానులకు కావాల్సిన ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ అందించేందుకు రవితేజ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా మారిపోయాడు. ఇప్పటికే భాను భోగవరపు దర్శకత్వంలో నటిస్తోన్న మాస్ జాతర సినిమా అక్టోబర్ 31న విడుదలకు రెడీ అవుతోంది. ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ నేపథ్యంలో మూవీ ప్రమోషన్స్ కూడా కొనసాగుతున్నాయి. కాగా ఈ సినిమా రిలీజ్ కాకముందే రవితేజ కొత్త సినిమా వార్త నెట్టింట వైరల్ అవుతోంది. కిశోర్ తిరుమల దర్శకత్వంలో రవితేజ నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ ఆర్‌టీ76. ఈ చిత్రంలో అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా ఈ మూవీ అప్‌డేట్ షేర్ చేసి మూవీ లవర్స్, అభిమానుల్లో జోష్ నింపుతోంది ఆషికా రంగనాథ్. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ స్పెయిన్‌లో కొనసాగుతోంది. స్పెయిన్‌లో సాంగ్ షూట్ పూర్తయిన సంబంధించిన విషయాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. ఈ షూట్‌తో స్పెయిన్ షెడ్యూల్ కూడా పూర్తయినట్టు తెలిపింది. రవితేజ్ అండ్ టీం త్వరలోనే ఇండియాకు తిరిగిరానుంది. ఇంకా టైటిల్ ఫిక్స్ కాని ఈ ప్రాజెక్టు 2026 సంక్రాంతి కానుకగా విడుదల కానుంది. ఇండియాకు తిరిగిరాగానే మాస్ జాతర ప్రమోషన్స్‌తో బిజీ కానున్నాడు రవితేజ. ఈ చిత్రలో రవితేజ రైల్వే పోలీసాఫీసర్‌గా సందడి చేయబోతున్నాడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సంయుక్తంగా తెరకెక్కుతున్నీ చిత్రంలో రాజేంద్రప్రసాద్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నాడు.





## స్పీడ్ పెంచిన శ్రీనిధి శెట్టి

టాలీవుడ్‌లో మరో క్రేజీ కాంబినేషన్ ఫిక్స్ అయ్యింది. విక్టరీ వెంకటేశ్, దర్శకుడు త్రివిక్రమ్ కాంబినేషన్‌లో ఓ చిత్రం రూపుదిద్దుకుంటున్న విషయం తెలిసిందే. హారిక అండ్ హాసిని చిత్ర నిర్మాణ సంస్థ ఈ సినిమాను నిర్మిస్తోంది. అయితే ఈ సినిమాలో కథానాయిక విషయంలో శ్రీనిధి శెట్టి, రాశీ ఖన్నా అంటూ పలువురి పేర్లు తెర మీదకు వచ్చినా చివరకు కన్నడ నటి శ్రీనిధి శెట్టిని ఫైనల్ చేశారు. తాజాగా మంగళవారం శ్రీనిధి జన్మదినాన్ని పురస్కరించుకుని మేకర్స్ శుభాకాంక్షలు తెలుపుతూ అధికారికంగా ప్రకటించారు. ఇప్పటికే ఈ ఏడాది హిట్3 చిత్రంతో మంచి విజయం రుచి చూసిన శ్రీనిధి దీపావళికి తెలుసు కదా అనే సెన్సిబుల్ సినిమాతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇది ఇలా ఉండగానే విక్టరీ వెంకటేశ్, త్రివిక్రమ్ వంటి అగ్ర స్థాయి టీమ్‌తో పని చేసే ఛాన్స్ దక్కడంతో ఆమె ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఇప్పుడు ఈ చిత్రమే కాకుండా తమిళంతో అజిత్‌తో ఒకటి తెలుగులో మరో రెండు సినిమాలు సైతం అమ్మడి చేతిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలాఉంటే.. ఇప్పటికే వెంకటేశ్ సూపర్ హిట్ చిత్రాలు 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' చిత్రాలకు త్రివిక్రమ్ రచన చేశారు. దీంతో ఇప్పుడు వీరిద్దరి కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం ప్రేక్షకుల్లో విపరీతమైన అంచనాలు ఏర్పడ్డాయి. అదేవిధంగా తమన్ కాకుండా యానిమల్ ఫేం హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తుండడం విశేషం. కాగా ఈ మూవీ 2026 వేసవిలో ప్రేక్షకుల ఎదుటకు వచ్చే అవకాశం ఉంది.

## కలెక్షన్లు రాబడుతున్న డ్యూడ్



కొన్ని కాంబినేషన్ల కోసం చాలా సందర్భాల్లో ముమ్మరంగా ప్రయత్నిస్తూనే ఉంటారు. కానీ, అనుకున్నప్పుడు వర్కవుట్ కావు. కానీ, అనుకోని సందర్భాల్లో స్క్రీన్ మీద తళుక్కుమంటాయి. అలాంటి కాంబో డ్యూడ్ మూవీకి కుదిరిందని అంటున్నారు ప్రదీప్ రంగనాథన్. ఆయన హీరోగా నటించిన సినిమా 'డ్యూడ్'. మమిత బైజు హీరోయిన్‌గా నటించారు. "డ్యూడ్‌లో నేను చేసిన కేరక్టర్ చాలా స్ట్రాంగ్‌గా ఉంటుంది. అసలు ఇలాంటి రోల్ కెరీర్లో ఇంత ఎర్లీ స్టేజ్‌లో చేస్తానని నేను ఊహించనేలేదు. అందుకే ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాను. డైలాగులు కూడా రాత్రుళ్లు ఇంటికి తీసుకెళ్లి బట్టీపట్టేదాన్ని. నిద్రపోకుండా ప్రాక్టీస్ చేసేదాన్ని. లైన్స్ గుర్తుంటే కెమెరా ముందు ఎంతైనా ఎమోషన్స్ పండించడానికి వెసులుబాటు ఉంటుంది. ఆ విషయం డ్యూడ్‌తో నాకు బాగా తెలిసొచ్చింది. ఫ్యూచర్‌లోనూ ఇలాంటి కేరక్టర్లు వచ్చినప్పుడు ఈ ప్రాక్టీస్ ఉపయోగపడుతుంది" అని అన్నారు మమిత. అసలు మమితతో తనకున్న అనుబంధం గురించి చెప్పుకొచ్చారు ప్రదీప్ రంగనాథన్. "మమిత సినిమాల్లోకి రాకముందు ఓ షార్ట్ ఫిల్మ్ లో నటించారు. ఆమె అప్పడాన్ని విరగ్గొట్టి తినే సీన్ నాకు చాలా బాగా నచ్చింది. నేను సినిమా చేసేటప్పుడు మమితను తీసుకోవాలనుకున్నా. కానీ ఆ సమయంలో వనంగాన్‌కి డేట్స్ ఇచ్చారు మమిత. (సూర్య చేయాల్సిన సినిమా వనంగాన్.. స్టార్ట్ కాకముందే ఆగిపోయింది. సూర్య ప్లేస్‌లో మరో హీరో చేశారు. సూర్యని అనుకున్నప్పుడు మమితను అనుకున్నారు. ఆ తర్వాత ఈక్వేషన్స్ మారిపోయాయి). అరే.. మంచి పెర్ఫార్మర్‌ని మిస్ అయ్యామే అనుకున్నా. కానీ డ్యూడ్ చేసే సమయంలో మమిత బైజును హీరోయిన్‌గా అనుకుంటున్నట్టు డైరక్టర్ చెప్పారు. వినగానే నాకు అప్పటిదాకా జరిగిందంతా కళ్ల ముందు తిరిగింది" అని అన్నారు ప్రదీప్ రంగనాథన్. ఈ దీపావళికి విడుదలైన డ్యూడ్ మూవీ సూపర్ హిట్ టాక్ తో దూసుకుపోతుంది. తమిళంతోపాటు తెలుగులోనూ ఈ చిత్రానికి మంచి రెస్పాన్స్ వస్తుంది. మరోవైపు భారీగా కలెక్షన్స్ కొల్లగొడుతుంది. ఈ చిత్రంలో మమితా, ప్రదీప్ జంటగా నటించిన సంగతి తెలిసిందే.

## రామ్‌చరణ్‌తో జోడిగా కృతి సనన్!

### చాన్స్ ఇచ్చిన సుకుమార్

ఇతర భాషల నుంచి చాలా మంది ముద్దుగుమ్మలు మన దగ్గరకు వచ్చి స్టార్స్ గా మారుతున్నారు. తెలుగు అమ్మాయిలకు మంచి అవకాశాలు వస్తున్నా కూడా ఇతర భాషల హీరోయిన్స్ మన దగ్గర స్టార్ డమ్ సొంతం చేసుకుంటున్నారు. కన్నడ నుంచి వచ్చిన రష్మిక మందన్న తెలుగు సినిమాలతోనే విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది. అలాగే హిందీ నుంచి వచ్చిన మృణాల్ మన దగ్గర టాప్ హీరోయిన్.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎంతో మంది పేర్లు లిస్ట్ లో ఉంటాయి. అయితే ఇతర భాషల నుంచి వచ్చిన అందరు హీరోయిన్స్ సక్సెస్ అవ్వరూ.. కొంతమంది మాత్రం బ్యాక్ టు బ్యాక్ డిజాస్టర్ అందుకుంటూ ఉంటారు. దాంతో తిరిగి తమ ఇండస్ట్రీకి చెక్కేస్తుంటారు. అలానే ఓ అమ్మడు తెలుగులో రెండు సినిమాలు చేసింది. రెండు పెద్దగా ప్రేక్షకులను మెప్పించలేదు.. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? తెలుగులో డిజాస్టర్ అందుకుంది.. బాలీవుడ్ లోనూ పెద్దగా హిట్స్ లేవు. అయినా కూడా ఇప్పుడు ఓ బడా హీరో పిలిచి మరి ఛాన్స్ ఇచ్చాడు ఆ అమ్మడికి.. ఇంతకూ ఆమె ఎవరో కాదు.. బాలీవుడ్ పొడుగుకాళ్ల సుందరి కృతి సనన్. బాలీవుడ్ బ్యూటీ కృతి సనన్ గురించి చెప్పక్కర్లేదు. ఇప్పుడు హిందీలో సెటిల్ అయిన భామ.. ముందుగా తెలుగులోనే నటించింది. మహేష్ బాబు, సుకుమార్ కాంబోలో వచ్చిన 1 నేనొక్కడినే చిత్రంతో నటిగా తెరంగేట్రం చేసింది. ఆ సినిమా పెద్దగా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ఆతర్వాత నాగచైతన్యతో కలిసి దోచేయ్ అనే సినిమా చేసింది. ఈ సినిమా డిజాస్టర్ అవ్వడంతో బాలీవుడ్ షిఫ్ట్ అయ్యి అక్కడే వరుస సినిమాల్లో నటిస్తుంది. మొన్నామధ్య ప్రభాస్ తో కలిసి ఆదిపురుష్ అనే సినిమా చేసింది. రామాయణం నేపథ్యంలో వచ్చిన ఈ సినిమా డబుల్ డిజాస్టర్ అయ్యింది. ఇక ఇప్పుడు ఈ అమ్మడికి సుకుమార్ ఛాన్స్ ఇచ్చారని తెలుస్తుంది. సుకుమార్, రామ్ చరణ్ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమాలో కృతి సనన్ హీరోయిన్ గా నటిస్తుందని టాక్ వినిపిస్తుంది. గతంలో సుకుమార్ తెరకెక్కించిన వన్ నేనొక్కడినే సినిమాలో కృతి హీరోయిన్ గా చేసింది. ఇప్పుడు మరోసారి ఆమెకు సుక్కు ఛాన్స్ ఇచ్చాడని తెలుస్తుంది.

## బాలీవుడ్‌లో బిజీగా మారిన శ్రీలీల

పైకి ఖాళీగా ఉన్నట్లే కనిపిస్తుంది కానీ నిజానికి చాలా బిజీగా ఉన్నారు శ్రీలీల. అస్సలు ఖాళీ లేకుండా ఉన్నారీ భామ. ఓవైపు టాలీవుడ్.. మరోవైపు బాలీవుడ్.. ఇంకోవైపు కోలీవుడ్.. అన్ని ఉడ్లలో మోస్ట్ వాంటెడ్ అయిపోతున్నారు శ్రీలీల. ముఖ్యంగా ముంబై నుంచి అమ్మడికి అదిరిపోయే అవకాశాలు వస్తున్నాయి. ఆల్రెడీ కార్తిక్ ఆర్యన్ హీరోగా శ్రీలీల హిందీలో డెబ్యూ చేస్తున్నారు. ఈ చిత్ర షూటింగ్ వేగంగా జరుగుతుంది. 2026 ఫస్టాఫ్‌లో విడుదల కానుంది ఈ చిత్రం. ఇది సెట్స్‌పై ఉండగానే.. మరో రెండు మూడు ఆఫర్స్ శ్రీలీల ఖాతాలో చేరిపోయేలా ఉన్నాయి. మరోవైపు రణ్‌వీర్ సింగ్‌తో అట్లీ దర్శకత్వంలో ఓ యాడ్ చేసారు శ్రీలీల. దీన్ని ఏకంగా ఓ సినిమా రేంజ్‌లో తెరకెక్కించారు అట్లీ. తెలుగులోనూ ఫుల్ బిజీగా ఉన్నారు శ్రీలీల. ఇప్పటికే పవన్‌తో నటిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ షూట్ పూర్తి కాగా.. మాస్ జాతర అక్టోబర్ 31న విడుదల కానుంది. ఈ రెండింటి తర్వాత శ్రీలీల తెలుగులో గ్యాప్ తీసుకుంటున్నారు. మరోవైపు తమిళంలో పొంగల్‌కు పరాశక్తితో రాబోతున్నారు. మూడు ఇండస్ట్రీలను కవర్ చేస్తూ సూపర్ బిజీ అయిపోయారు ఈ బ్యూటీ. వరస సినిమాలైతే చేస్తున్నారు కానీ విజయాల విషయంలో మాత్రం కాస్త వెనకబడ్డారు శ్రీలీల. చివరగా గుంటూరు కారం పర్లేదనిపిస్తే.. భగవంత్ కేసరి హిట్ లిస్టులో చేరింది. ఆ తర్వాత పుష్ప 2లో కిస్ కిస్ కిసిక్ పాటతో దేశాన్ని ఊపేసారు ఈ బ్యూటీ. ఇప్పుడు మళ్లీ జోరు పెంచేస్తున్నారు. మరి ఇందులో ఆమె కోరుకున్న విజయం ఏ ఇండస్ట్రీ నుంచి వస్తుందో చూడాలి.



Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNIVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**